

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 03, మే 2024 | 16 పేజీలు


## నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

- కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్
- భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే జరపాలి
- ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు పంపిణీ చేయాలి
- డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా నిఘా ఉంచాలి
- లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

2లో

2 లో..

# ఓరుగల్లులో హస్తం జోరు



- ప్రచారంలో దూసుకు పోతున్న కడియం కావ్య
- గెలుపు లాంచనమేనా...?
- ఏడు నియోజకవర్గాల్లో ప్రచారంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యేలు
- సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలతో ఓరుగల్లు కాంగ్రెస్‌లో నయాజోష్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలకు గాను 15కు పైగా హస్తగతం చేసుకోవాలని ఏఐసిసి సూచనలతో పిసిసి అధ్యక్షుడు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తుండటంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో నయాజోష్ నెలకొంది. చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లు పార్లమెంట్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హస్తం పార్టీ అభ్యర్థి కడియం కావ్య ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి హన్మకొండ మడికొండలో, భూపాలపల్లి పరకాల నియోజక వర్గాల్లో జరిగిన జన జాతర భారీ బహిరంగ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ఓరుగల్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కాగా విద్యావంతు రాలైన కడియం కావ్య తనతండ్రి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజకీయ చైతన్యాన్ని పునికి పుచ్చుకొని కాంగ్రెస్ పార్టీ మ్యాని ఫేస్టోలో ప్రజల వద్దకు తీసుకెళ్లి ఓట్లు అడు గడంలో సఫలీకృతం అవుతున్నారు. అతే

-లక్షాయాభైవేల పైచిలుకు మెజార్టీతో వరంగల్ స్థానాన్ని కైవసం చేసుకుంటాం

-పార్లమెంట్ ఇంచార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బాధ్యతలు తీసుకొని 7 నియోజక వర్గాల ఎమ్మెల్యేలను సమయత్తం చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గురువారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లా డుతూ ఓరుగల్లు పార్లమెంట్ పరిధి లోని ఎమ్మెల్యే కృషితో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వ యంతో అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరింత ఉత్సా హంతో ప్రచారాన్ని నిర్వహి స్తున్నారని లక్షాయాభైవేల పైచిలుకు మెజార్టీతో కడియం కావ్య గెలవబోతుందని వరంగల్ పార్ల మెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగుర బోతుందని రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

## ఈ నెల 5న జరిగే 5కె రన్‌ను విజయవంతం చేయాలి

- హనుమకొండ అదనపు, జిల్లా అధికారులతో కలిసి 5కె రన్ పోస్టర్ ఆవిష్కరణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



16 పేజీలో

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఓటరు చైతన్యంపై ఈ నెల 5వ తేదీన నిర్వహించే 5కె రన్‌ను విద్యార్థులు, యువత, మహి ళలు అధికారులు, ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో 5కె రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు కలిగిన ప్రతి ఓటరూ బాధ్యతగా ఓటు వేసేవిధంగా చైతన్యం తీసుకువచ్చేందుకు 5కె రన్‌ను ఈ నెల 5వ తేదీన ఉదయం 6 గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఏనుమాముల మార్కెట్‌లో అస్తవ్యస్తం



వివరాలు 16 లో..

- పాలకవర్గం లేక ఏడు నెలలు
- ఇటీవలే మార్కెట్ కార్యదర్శి, గ్రేడ్-2 కార్యదర్శి రిటైర్డ్
- ఇన్‌చార్జ్‌లదే ఇష్టారాజ్యం
- అవస్థలు పడుతున్న రైతులు
- మార్కెట్ అధికారులు ఏం చేస్తున్నట్లు?

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో పాలన అస్తవ్యస్తంగా మారింది. మార్కెట్‌కు ఏడు నెలలుగా పాలక వర్గం లేక పోవ డంతో పాటు కార్య దర్శి, గ్రేడ్-2 కార్యదర్శి గత నెల 31వ తేదీన రిటైర్డ్ కావడంతో పాలన గాడి తప్పాయని ఆరోపణలు

కలెక్టర్ దృష్టి సారించాలని అన్నదాత వేడుకోలు

అధికారుల కనుసన్నలోనే జీరో దందా

## విలేకర్ల ముసుగులో అక్రమ దందాలు

2 లో..

పరకాల- ప్రభాతవార్త:

పరకాల ప్రాంతంలో అక్రమ దందా చేయిం చడం యూట్యూబ్, పీడీఎఫ్ విలేకరులు దిట్టలు అనే ఆరోపణలు తాజాగా వెలుగులోకి

# ఓరుగల్లులో హస్తం హవా

ఎమ్మెల్యే పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గురువారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ ఓరుగల్లు పార్ల మెంట్ పరిధిలోని ఎమ్మెల్యే కృషితో కాంగ్రెస్ కార్యకర్తలు

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ స్థాయిలో విస్తృత సమావేశాలు ఎన్నికల ప్రచార సభలు నిర్వహిస్తూ ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యే అధ్యక్షతన ఇప్పటికే రివ్యూ మీటింగ్‌లు నిర్వ హించారు. రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుతో పాటు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏఐసిసి అధినేత రాహుల్‌గాంధీ విడుదల చేసిన పాంచ్‌న్యాయ్ మ్యానిఫెస్టోను ఓటర్ మహా శయులకు గడప గడపకు అందించడంలో గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ శ్రేణులు ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు.

-లక్షాయాభైవేల పైచిలుకు మెజార్టీతో వరంగల్ స్థానాన్ని కైవసం చేసుకుంటాం

-పార్లమెంట్ ఇంచార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బాధ్యతలు తీసుకొని 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సమయత్తం చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా



సమన్వయంతో అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని లక్షాయాభైవేల పైచిలుకు మెజార్టీతో కడియం కావ్య గెలవబోతుందని వరంగల్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగురబోతుందని రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

# బండి సంజయ్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలి

రామడుగు ప్రభాతవార్త:

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రం లోని వైశ్యభవన్‌లో మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలోమండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ 10 ఏళ్ల పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. గ్రామాల్లోని ప్రతి బూత్‌లో గడప గడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు జరిగే ప్రతి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, బండ తిరుపతి రెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, బిజెపి ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, ఉపాధ్యక్షులు కల్లెం శివ, వేమండ్ల కుమార్, కారుపాకాల అంజి, అంబటి నర్సింగం, శరత్ చంద్రారెడ్డి, ప్రబరి అంబేద్కర్ బిజెవైఎం మండల అధ్యక్షులు దూరిశెట్టి



రమేష్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బందరి శ్రీనివాస్, వంచ మనోజ్‌రెడ్డి, మాడిశెట్టి జయంత్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు సింగసాని మల్లేశం, సీనియర్ నాయకులు అంజిబాబు, కట్ట రవీందర్, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చాకుంట మాజీ సర్పంచ్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని చాకుంట గ్రామ మాజీ సర్పంచ్ పెద్ది శంకర్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు చొప్ప దండి శాసన సభ్యులు మేడి పల్లి సత్యం ఆదేశాల మేరకు పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పార్టీ ఖండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంబోజి సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కుల సంఘాల నాయకులు

**చొప్పదండి ప్రభాతవార్త:** మండలపరిధిలోని దేశాయిపేట గ్రామంలో పలువురు కుల సంఘాల నాయకులు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఇందులో గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ పాకాల మల్లేశం గౌడ్, డైరెక్టర్ వడ్లకొండ కొమురయ్య గౌడ్, మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల రాములు గౌడ్,మున్నూరుకాపు సంఘం నాయకులు పూరెల్ల రవీందర్, సింగిరెడ్డి ప్రకాష్ రెడ్డి,పద్మశాలి సంఘం నాయకులు మోర చంద్రయ్య, దేశాయిపేట గ్రామ యువకులు పెరుమాండ్ల కందుల రాజు తో పాటు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పాకాల మోహన్ గౌడ్, పార్టీ గ్రామ శాఖ నాయకుడు కనకం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం

రామడుగు ప్రభాతవార్త:



చొప్పదండి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఇంటింటికి ప్రచారం చేశారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎన్నికల తర్వాత అమలు చేసే పథకాలను ప్రజలకు వృద్ధులకు వివరిస్తూ వెలిచాల రాజేందర్‌రావును బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ ఉపాధ్యక్షులు మామిడి దిలీప్ కుమార్, యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ యువ నాయకులు అనుపురం పర్శరాం గౌడ్, యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుర శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ రామడుగు మండల వర్కింగ్‌ప్రెసిడెంట్ పల్లె రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల ఎస్సీ సెల్ నాయకులు చొప్పదండి అనిల్‌కుమార్, నాయకులు సలీం, అజయ్, వేణు, వీరేశం, మల్లేశం, శేఖర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**తిమ్మాపూర్ ప్రభాత వార్త:** కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని 8 వ డివిజన్ అలుగునూర్‌లో గురువారం పార్లమెంట్ సభ్యులు వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.అల్గునూర్ మాజీ సర్పంచ్ దాసరి యశోద నాగేందర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# విలేకర్ల ముసుగులో అక్రమ దందాలు

### -చక్రం తిప్పేది యూట్యూబ్, పిడిఎఫ్ రిపోర్టర్లే

### -బ్లాక్ మెయిలింగ్-సెటిల్‌మెంట్లు

### -వీరికి ఒక సుపారీగ్యాంగ్

పరకాల- ప్రభాతవార్త:

మొదటి పేజీ తరువాయి

పరకాల ప్రాంతంలో అక్రమ దందా చేయించడం యూట్యూబ్, పీడీఎఫ్ విలేకరులు దిట్టలు అనే ఆరోపణలు తాజాగా వెలుగులోకి వస్తున్నాయి ఎవరికి వారే సొంతంగా యూట్యూబ్ ఛానల్, పీడీఎఫ్ పత్రికలు పెట్టుకొని వ్యవహారం కొనసాగించడం గమనార్హం. బ్లాక్ మేయిలింగ్ గాని, సెటిల్మెంట్లు గాని చేయడంలో వారు సిద్ధహస్తులు, వీరికి ఒక సుపారీ గ్యాంగ్ కూడా ఉందని, తేటతెల్లమవుతోంది. వడ్డీ వ్యాపారులు, ఫైనాన్సర్లు సమస్యలు ప్రధానంగా డీల్ చేయడంలో వారికి వారే సాటి, అంతేకాకుండా భూదందాల లోనూ, ఇసుక మాఫియా వారితో వీరికి సత్సంబంధాలు ఉన్నాయని సమాచారం ఒకసారి గృహ నిర్మాణ స్థల విషయంలో వీరు జోక్యం చేసుకోవడంతో సదరు బాధితుడు ఆత్మహత్యకు పాల్పడి సెల్‌ఫోన్‌లో తనను బెదిరిస్తున్న విలేకరి, రాజకీయ నాయకుల వేధింపులే కారణమని రికార్డు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో అప్పట్లో సంచలనం సృష్టించింది. తాజాగా ఒక వడ్డీ వ్యాపారి ఇటీవల ఆ గ్యాంగ్‌తో డీల్ కుదుర్చుకొని అప్పు తీసుకున్న వ్యక్తిని కిడ్నాప్ చేసి బలవంతంగా అతని ఆస్తిని బాండు పేపర్ మీద రాయించుకున్నారు. అతని భార్య అతనిని దాచి పెట్టి కిడ్నాప్ డ్రామా ఆడుతోందని నమ్మించేలా సృష్టించి కేసు నమోదు చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా కిన్నాడప్ చేర నుంచి బయటపడిన ఆ వ్యక్తి పోలీస్ ఉన్నతాధికారిని కలిసి వివరాలు తెలియజేశారు. దాంతో ఆ అధికారి సీసీ పుటేజీలను పరిశీలించి నింధి తులను గుర్తించారు. ఈ కేసులో ప్రస్తుతం ఐదురిని పరకాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇప్పుడు ఆ విలేకరి గ్యాంగ్ ఊచలు లెక్కబెడుతోంది.

## కె.వేణుమాధవ్‌తో పాటుమరో నలుగురికిపై కేసు నమోదు

పోచమ్మ మైదాన్, మే 02 ప్రభాతవార్త



వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేటుకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుమాధవ్‌తో పాటు మరో నలుగురిపై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే వరంగల్ అండర్ రైల్వే గేట్‌లోని ఉరుసుగుట్ట సమీపంలో గల సర్వేనెంబర్ 484/ఎఫ్/ఎలో గల లక్కం సురేష్‌కు చెందిన 466 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం జరుపు తుండగా గతనెల 29న మధ్యాహ్నం అక్రమంగా ప్రవేశించి ఇంటి నిర్మాణానికి ఆటంకం కలిగించారు. దౌర్జన్యం చేసి దాడికి పాల్పడిన కేసులో బుడిగ చిట్టిబాబు, మినుముల భాస్కర్, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్‌తోపాటు పసుల రాజ్‌కుమార్‌లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షునిగా తాండ్ర వేణుగోపాల్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండల ఎన్ఎస్‌యూఐ మండలశాఖ అధ్యక్షునిగా తాండ్ర వేణుగోపాల్ నియామకం అయ్యారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అయనకు నియామక పత్రాన్ని అందజేశారు. విద్యార్థి సమస్యలను పరిష్కారించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల అఖిల్, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, నిజానపురం చందు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గుంటి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు అధ్యాపకుడు రవీందర్ పదవీ విరమణ

ఎడ్యుకేషన్ కేయూ, మే 2 (ప్రభాతవార్త) : కేయూలో 2011వ సంవత్సరంలో కేయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్మెంట్‌లో కాంట్రాక్టు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తు గురువారం పదవీ విరమణ చేస్తున్న మట్టెడ రవీందర్‌ను కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి సన్మానం చేయడం జరిగింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్మెంట్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ మట్టెడ రవీందర్ యూనివర్సిటీకి చేసిన సేవలను కొనియాడారు. కాంట్రాక్టు అధ్యాపకులకు విశ్వవిద్యాలయం నుంచి 15సంవత్సరాల లోపు పనిచేసి ఉంటే వారికి కూడా ఆర్థికసాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్జీప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్, డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జేత్యా, శశిధర్, డాక్టర్ లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలని కేయూ రిజిస్ట్రార్‌కు వినతి

ఎడ్యుకేషన్ కేయూ, మే 2 (ప్రభాతవార్త) : కేయూ పరిధిలో ఈనెల 6వ తేదీనుంచి జరిగే డిగ్రీ 2,4,6వ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఉప్పుల శివ మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలం ఎండ తీవ్రతకు అత్యవసరమైతేనే బయటకురావాలని ఆదేశాలు జారీచేసినాకూడా కేయూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తిస్తున్నారని, రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతూ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న క్రమంలో పరీక్షలు నిర్వహించడం సబబుకాదని, ఎండ తీవ్రతతోపాటు ఎన్నికలను కూడా పరిగణలోకి తీసుకుని కేయూపరిధిలోని డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని వారు కోరారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు అనిల్, శరత్, రవికుమార్, సంగీత్, శిరీష, కళ్యాణి, దీక్ష, అంకిత, బన్ని, సిద్ధు, సుచేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచార జోరులో బీఆర్ఎస్

భీమదేవరపల్లి (ప్రభాతవార్త): పార్లమెంట్ ఎన్నికల బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచార జోరందుకున్నారు. గురువారం జడ్పీటీసీ వంగ రవి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి ప్రచార జోరు సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ పోరాట పటిమతో తెలంగాణ ఉద్యమ సాధన పోరాటంలో చైతన్యవంతంగా సకలజనుల సమ్మెతో తెలంగాణ సాధించుకుందాని, అదే స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వంతో ప్రశ్నించి అభివృద్ధి పనులు సాధించుకోవడానికి కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపిస్తేనే కేంద్ర ప్రభుత్వంతో పోరాడొచ్చని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు గుడికందుల రాజు, మాజీ సమ్మక్క చైర్మన్ మాడుగుల అశోక్, ముల్కనూర్ యూత్ అధ్యక్షులు గుడికందుల పూర్ణచందర్ తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో దేశంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ**

**-దేశం కోసం నెహ్రూ, ఇందిరా జైలుకు వెళ్లారు**

**-రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబం**

**-మోదీ పాలనల్లో రూ. 100 లక్షల కోట్ల మేర అప్పులు చేశారు.**

**-భూపాలపల్లి రూరల్ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన**

భూపాలపల్ల రూరల్, మే 2, (ప్రభాతవార్త): దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ఆ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రిని చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ భూపాలపల్లి రూరల్ మండలంలోని నేరేడుపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్.యం కొత్తపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. భూపాలపల్లి రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో దేశంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని మన దేశం కోసం గాంధీ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయాలని కోరారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా జైలుకు వెళ్లారని, రాహుల్ గాంధీ ది త్యాగాల కుటుంబమని రూ. 100 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని తెలిపారు. వరంగల్లో డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. వచ్చే ఆగస్టు 15 న రుణమాఫిని అమలు చేస్తామని ప్రతి మిటింగ్‌లో ముఖ్యమంత్రి గారు చెప్పున్నప్పటికి కొందరు దాన్ని తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. అటువంటి వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశాలల్లో ఎమ్మెల్యే గారి వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, భూపాలపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మార్క విజయ్ లతో పాటు ఆయా గ్రామాల ఇంచార్జీలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థినిలకు సన్మానం

మఠంపల్లి మే 2 (ప్రభాతవార్త): మండలంలోని నాగార్జున సిమెంట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ 10వ తరగతి ఫలితాలలో 10/10 సాధించిన విద్యార్థినిలను గురువారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, పరిశ్రమ అధికారులు సన్మానించారు. పాఠశాల విద్యార్థినిలు శ్రీహితసాయి, సుష్మలను పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్, జీఎంహెచ్ఆర్ సతీష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ, పరిశ్రమ ప్రతినిధులు విద్యార్థినిలను అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# వాహన తనిఖీలో రూ.2.38లక్షల నగదుపట్టివేత

రఘునాథపల్లి, మే 2 (ప్రభాతవార్త) : నిబంధనలకు విరుద్ధంగా డబ్బులతో వెళ్లుతున్న ఇద్దరు వ్యక్తుల వద్దనుంచి రూ.2.38లక్షలను పట్టుకున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... టోల్‌ప్లాజా వద్ద గురువారం చేపట్టిన వాహనాల తనిఖీలో భాగంగా మండలంలోని సోమయ్య కుంటకు తండాకుచెందిన కేతావత్ బాబురావు తన ద్విచక్ర వాహనంలో రూ.1.80లక్షలు, ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామానికిచెందిన క్షేత్రి ఉప్పలయ్య అశోక్ లేలాండ్ ఆటోలో రూ.50,500లతో వెళ్లుతున్నారని, సరైన ఆధారాలు లేకపోవడంతో పోలీసులు వారిని వివరణ కోరగా ఎలాంటి ఆధారాలు చూపలేదని, సరైన ఆధారాలు చూపెట్టి డబ్బులు తీసుకువెళ్లాలని పోలీసులు తెలిపారు.

# ఈనెల 6నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 2 (ప్రభాతవార్త) : కేయూ పరిధిలోని డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 6నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి తెలిపారు. డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 6,8,10,16,18,21,25,29తేదీలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 7,9,15,17,20,22,28 తేదీలలో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, ఆరవ సెమిస్టర్‌పరీక్షలు ఈనెల 6,8,10,16,18,24,25,29,31, జూన్ 7, 11తేదీలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, బీసీఏ రెండవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 10,16,18, 21తేదీలలో, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 15, 17,20, 21, 28తేదీలలో, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 8, 10తేదీలలో, అదేవిధంగా బి ఒకేషనల్ పరీక్షలు, బీహెచ్ఎం పరీక్షలు, పీడీసీ పరీక్షలు యూనివర్సిటీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని అదనపుపరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు.

# ఓటర్ అవగాహన ర్యాలీ

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):



ముల్కనూర్‌లో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం పంచాయతీ సెక్రెటరీ పూర్ణచందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నుండి ముల్కనూర్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓటర్ ప్రతిజ్ఞ చేయించిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం పెంపొందించడానికి ఓటర్ల చైతన్య పెంపొందించే కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దేవేందర్, వైద్యాధికారి రాజశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి రాజేశ్వర్ రెడ్డి, మహిళా సంఘ సభ్యులు, సీఏలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టులు అందజేసిన గౌడ లక్ష్మణ్ ఫౌండేషన్

రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండల కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం క్రీడాకారులకు టీ షర్ట్ పంపిణీ కార్యక్రమం గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ పద్మావతీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, మెడిశెట్టి సురేష్, చెరుకు కరుణాకర్, దోమల ఆంజనేయులు, గౌటె భాస్కర్, గౌటె అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి-గోదాదేవి కళ్యాణ వేడుకలు

<u>*రేగొండ, మే 2, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రంలోని గడిపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం ఘనంగా వేణుగోపాల స్వామి - గోదాదేవి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామి గోదాదేవి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోత్సవాల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలో వేణుగోపాల స్వామి గోదాదేవిల విగ్రహాలతో పాటు, శ్రీరాముడు సీతాదేవి విగ్రహాలను తీసుకువచ్చి అలంకరించారు. వేణుగోపాలస్వామి గోదాదేవిల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. తిరిగి సాయంత్రం వేణుగోపాలస్వామి గోదాదేవిల విగ్రహాలను ఆలయంలో ప్రతిష్టించారు. వేణుగోపాలస్వామి కళ్యాణాన్ని తిలకించడానికి మండల కేంద్రంలోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఆలయ పూజారులు సముద్రాల సురేష్ ఆచార్యులు, తాండురి నరేష్ ఆచార్యులు వేణుగోపాలస్వామి గోదాదేవిల కళ్యాణాన్ని



వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సామల తిరుపతిరెడ్డి కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులందరికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి, ధర్మకర్తలు పత్తి బుచ్చిరెడ్డి, కట్ల రామ్ రెడ్డి, నర్ర సంజీవరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, గ్రామ పెద్దలు గోగుల చంద్రాకర్ రెడ్డి, గోగుల అశోక్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల గణేష్, గోగుల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**-మొక్కలు చెల్లించుకున్న ప్రముఖులు**

మండలంలోఇన వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన వేణుగోపాల స్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషిధర్ రెడ్డి, ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, ఎంపీపీ పున్నం లక్ష్మి రవిలు వేరువేరుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.

**-ఆలయ అభివృద్ధి కి సమాయం**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి వేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం పదివేల నూట 16 రూపాయలను విరాళంగా ఆలయ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి అందజేశారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## మట్టి పెల్ల పడి ఉపాధి హామీ పనిలో విరిగిన మహిళ కాలు

<u>*గణపురం, మే 2, ప్రభాతవార్త*</u>



ఉపాధి హామీ పనిలో ట్రాక్టర్ లో మట్టి పోస్తున్న క్రమంలో మట్టి పెల్ల కాలుపై పడి విరిగిన సంఘటన గణపురం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తోటి ఉపాధి హామీ కార్మికుల సమాచారం మేరకు.. గణప సముద్రం సరస్సులో మట్టి పనిచేస్తున్న సమయంలో చెరువులో మట్టి డబ్బాలతో ట్రాక్టర్లలో పోస్తున్న క్రమంలో మట్టిపెల్ల జారరి కాళ్లపై పడడంతో గణపురం గ్రామానికి చెందిన మోటపోతుల రాజేశ్వరి అనే మహిళ కాలు విరిగిపోయింది. అక్కడే ఉన్న తోటి కార్మికులు వెంటనే మహిళను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పని ప్రదేశంలో కాలు విరిగిన రాజేశ్వరికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేయాలని ఆదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన రాజేశ్వర్‌కి మండల ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సింగరేణి ఓపెన్ కాస్ట్ కార్మికులకు తాత్కాలిక టెంట్లు, వసతులు ఏర్పాటు చేయాలి

<u>*గణపురం, మే 2, ప్రభాతవార్త*</u>

గణపురం మండలంలోని బస్వరాజుపల్లి లోని సింగరేణి ఓపెన్ కాస్ట్ 2 విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేసవి కాలపు దృశ్య తాత్కాలిక వసతులను ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుతున్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంగా ఓపెన్ కాస్ట్ 2 లో మరింత ఉష్ణోగ్రతలు నమోదు అవ్వగా క్వారీలో విధులు నిర్వహిస్తున్న సిగరేణి కార్మికులకు, ప్రవేట్ కార్మికులు, సూపర్వైజర్లకు తాత్కాలిక టెంట్లు, చల్లటి మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు తదితర వసతులను ఏర్పాటు చేసి అధిక ఉష్ణోగ్రతల భారీ నుండి కార్మికులకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులను కోరుతున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువ మోతాదులో ఉండడంతో అదే విధంగా క్వారీలో నిరంతరం యంత్రాయ ప్రక్రియ కొనసాగుతుండడంతో అధిక వేడి తాపం నుండి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాబట్టి సింగరేణి అధికారులు వారి ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని పలు వసతులను కల్పించాలని సింగరేణి అధికారులను వేడుకుంటున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**-ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థించిన కాంగ్రెస్ నాయకులు**

<u>*మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త*</u>

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్తించారు. గురువారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిద్దల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తున్న ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజల బాగోగులు తెలుసుకొని ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మనకు పైన కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మనకు ఎలాంటి కష్టాలు ఉండవని తెలియజేశారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తుటి భాస్కర్ రెడ్డి మాజీ ఎంపిపి పర్శవేణి భాగ్య సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నవరం నాయక్, దేవుసింగ్ పాల్గొన్నారు.



## వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభం

<u>*మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త*</u>



జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి చిర్ర రఘు ఆదేశాల మేరకు మహాముత్తారం మండల కేంద్రంలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరంను సీనియర్ క్రీడాకారులు మరియు కబడ్డీ శిక్షకుడు పక్కల రాజబాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. క్రీడలు నెలరోజుల పాటు జరిగే ఈ కబడ్డి శిక్షణలో మండలంలోని క్రీడాకారులు శిక్షణ తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మన మండలానికి, మన జిల్లాకి మంచి పేరు తీసుకొచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కబడ్డీ కోచ్ పక్కల రాజబాబు క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు తలారి బాబు, శాంతి కుమార్, అర్జున్, రాజేందర్, పుట్టల పోశయ్య, పర్వతాలు, కొండా అరవింద్, బోడ దేవేందర్, పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు

**-గుడుంబా పట్టివేత, చక్కర పానకం ధ్వంసం**

**-పలువురిపై కేసు నమోదు**

<u>*మల్హార్‌రావు, మే 2, ప్రభాతవార్త*</u>



మండలంలోని ఆన్సన్‌పల్లి మరియు నాచారం గ్రామాలలో గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండ్ ఆధ్వర్యంలో కాటారం ఎక్సైజ్ సిబ్బంది మరియు డిటిఎఫ్ భూపాలపల్లి సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 1950 లీటర్ల గుడుంబా తయారీకి ఉపయోగించే చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడులలో నాలుగు కేసులు నమోదు చేసి లావుడియా తిరుపతి అనే వ్యక్తి కి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. దాడులలో జిల్లా మద్య నిషేద మరియు అబ్కారి అధికారి వి.శ్రీనివాస్, కాటారం ఇన్స్పెక్టర్ టి.నరేందర్, డిటిఎఫ్ భూపాలపల్లి ఇన్స్పెక్టర్ రాజసమ్మయ్య, కాటారం సబ్ ఇన్స్పెక్టర్ బి.కిష్టయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డెఫ్ క్రీడాకారునికి ఆర్థిక సాయం చేసిన యూత్ నాయకులు

<u>*రేగొండ, మే 2, ప్రభాతవార్త*</u>



మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన డెఫ్ క్రికెట్ క్రీడాకారుడూ పసుల రాజు ప్రయాణ ఖర్చులకోసం మండల కేంద్రానికి చెందిన యువజన నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మాడగాని మనోహర్ గౌడ్, మాడగాని నరేష్ గౌడ్‌లు డెఫ్ క్రికిట్ కీరాకారుడు పసుల రాజుకు గురువారం రూ. 25 వందల ఆర్థిక సాయం అందజేశారు. రాబోయే రోజుల్లో డేట్ క్రికెట్ క్రీడల్లో మరింత రాణించి ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని వారు తెలిపారు. కష్టపడి ఈ స్థాయికి చెరుకున్న పసుల రాజును శాలువా తో సన్మానించారు. వారితోపాటు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పిటిసి సాగర్

<u>*చిట్యాల, మే 2, ప్రభాతవార్త*</u>



మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను జెడ్పిటిసి గొర్రె సాగర్ గురువారం పరామ ర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లగరిగ గ్రామానికి చెందిన తోట చంద్రమౌళి, బండి చిన్న తిరుపతయ్య, ఏరుకొండ రాజమౌళి, జూకల్ గ్రామానికి చెందిన దేశ్ని వీరమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిటిసి జంబుల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ చాడ ఆనంద్ రెడ్డి, గుర్రం మహేందర్, రాజకొమురయ్య, బాబా రాజు, రవీందర్ తదితరులు ఉన్నారు.

# 5కే రన్‌ను విజయవంతం చేయాలి

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



ఓటరు చైతన్యంపై ఈ నెల 5వ తేదిన నిర్వహించే 5కే రన్‌ను విద్యార్థులు, యువత, మహిళలు అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో 5కే రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్‌కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాలో భాగంగా ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు కలిగిన ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా ఓటువేసేవిధంగా చైతన్యం తీసుకువచ్చేందుకు 5కే రన్‌ను ఈ నెల 5వ తేదిన ఉదయం 6గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5కే రన్‌ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.




## ప్రశాంతవాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఓపీవోలు పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాప్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధిలోని 254 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపీవోలకు ఎన్నికల నిర్మాణకు సంబంధించి రెండో విడుత శిక్షణ కార్యక్రమం కొనసాతుండగా జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో, ఏపీవో, ఓపీవోలను ఉద్యేఇంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి మూడు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని అన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పీవోలు, ఏపివోలు, ఓపీవోలు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, షెడ్ నెట్, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైసవి దృష్ట్యా పీవోలు, ఏపీవోలు, ఓపివోలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ శంకర్‌కుమార్, పరకాల, గీసుగొండ, తహసీల్దార్లు భాస్కర్, రియాజుద్దిన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రక్షణ కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

ప్రభాతవార్త-బాలసముద్రం:



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించి, భారత రాజ్యాంగంలో రిజర్వేషన్‌లను కాపాడుకుందామని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కొటూరి మానవతారాయ్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ నిరుద్యోగ జేఏసీ కేయు, జేఏసీ ఓయూ జేఏసీ సంయుక్తంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిన మోడి బిజెపిలను ఓడించి తీరుతామని హెచ్చరించారు. కేంద్ర, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న సుమారు 30లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ సమస్యను పెంచి పోషించిన బిజెపి పార్టీకి ఓటమి తప్పదన్నారు. తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని ఒక్కంటికి అమ్మివేస్తూ ఆ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఉద్యోగాలను ఎత్తివేస్తూ, పరోక్షంగా రాజ్యాంగంలో రిజర్వేషన్‌లను ఎత్తివేసే బిజెపి పార్టీ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉందని రేవంత్‌రెడ్డి వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో కొట్లాడుతుంటే అధికారంలో ఉన్న బిజెపి వర్గీకరణ చేయకుండా మాదిగలను నయవంచన చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, జాతీయ విద్యార్థి కేయూ జేఏసీ అధ్యక్షులు ఆంగోతు వినోద్‌నాయక్, కేయూ నాయకులు తాళ్లపల్లి నరేష్, భూక్య రమేష్‌నాయక్, మహ్మద్, మహబూబ్‌పాషా, మాలోతు వెంకన్న, గుండెటి సుమన్, సంపత్, బానోతు సునిల్‌నాయక్, నిరుద్యోగ జేఏసీ నాయకులు తిరుపతినాయక్, అజ్మీర వెంకట్, సోమరాజు, నాగరాజు, రాజు, భూక్య రవి, రాథోడ్, అరుణ్, కోడెం సాయిరాం, ప్రశాంత్, శ్రీనివాస్, అబిల్, ఎండి. అజిత్, ఎండి. కరీమ్, రాందాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ట్స్ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, వరంగల్, హన్మకొండ కాన్స్టెన్సీ జిల్లా స్వాప్-2024 ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఆడిటోరియంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ప్రొ.తాటికొండ రమేష్, గౌరవ అతిథిగా హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, కేయూ రిజిస్ట్రార్‌ప్రొ.మల్లారెడ్డి, కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ.ఈసంనారాయణ, డీఆర్‌డీఏ నోడల్ ఆఫీసర్ నాగ పద్మజ, ఎం.శ్రీనివాసరావు, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.మధురిమ, కన్వీనర్ డాక్టర్ రమేష్ పాల్గొనే కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శంకర్‌జ్యోతి అధ్యక్షత వహిస్తారని, ఈకార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటారన్నారు.

## అక్రమ కేసులను న్యాయబద్దంగా ఎదుర్కొంటాం

**-బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సోమా భరత్ కుమార్**

ప్రభాతవార్త-బాలసముద్రం:



బాల సముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం లీగల్ సెల్ సమావేశం అడ్వకేట్ జనార్ధన్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. అక్రమ కేసులను న్యాయబద్ధంగా ఎదుర్కొంటామని,పార్టీని కాపాడుకోవడంలో లీగల్ టీం తోడ్పాటునందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్‌కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సోమా భరత్ కుమార్ అన్నారు. బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో లీగల్ సెల్ సమావేశం మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో అడ్వకేట్ జనార్ధన్ గౌడ్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సోమా భరత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లాడిన అనేక సంఘాల్లో లాయర్ల జేఏసీ అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం ఢిల్లీలో సైతం పోరాడిన చరిత్ర అడ్వకేట్లదని కొనియాడారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు కేసులు, జైలు శిక్షలు పడితే లాయర్లు స్వంత ఖర్చుతో బెయిళ్లు ఇప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి సేవలందించే అడ్వకేట్లకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, హనుమకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఏర్పాటు రాష్ట్ర వ్యాప్తంగా లీగల్ సెల్ బలోపేతానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. కేసీఆర్ సైతం న్యాయవాదులకు ఇన్సూరెన్స్ చేయించారని, బడ్జెట్‌లో నిధులు సైతం కేటాయించిన ఘనత ఆయనకు సొంతమని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులపై మోపే అక్రమ కేసులను లీగల్ సెల్ ద్వారా ఎదుర్కొంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాలా లీగల్ సెల్ నూతన కమిటీ ఏర్పాటు అభినందనీయమని అన్నారు. పార్టీకి అనుబంధంగా ఏళ్లుగా సేవ చేసిన న్యాయవాదులకు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. పార్టీ కష్టకాలంలో అండగా ఉండేందుకు స్వచ్చంధంగా ముందుకు వచ్చిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల లీగల్ సెల్ నూతన కమిటీలను బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సోమా భరత్ కుమార్ ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డా.సుధీర్ కుమార్, కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కమిటీ వివరాలు హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రాల వినోద్, ఉపాధ్యక్షులు శ్రీరాం కిరణ్ కుమార్, నాయిని రవి, వసంత్ యాదవ్, వేణు పటేల్, ఎంకే అంబేద్కర్, అంజయ్యా గౌడ్, అబ్దుల్ నబీ, ప్రధాన కార్యదర్శి జీ శివరాజ్, కోశాధికారి పీ.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు పీ.బస్వరాజ్, శ్రీరామ్ నాయక్, మహేష్ పటేల్, నవీన్ కుమార్, రాంప్రసాద్, అరుణా, కమిటీ సభ్యులు సమ్మిరెడ్డి, ప్రవీణ్ కుమార్, సంపత్, జాషువా, కే ఉషా, రాజు, చాంద్ పషా, మల్లేశం, గౌరవ సలహాదారులు ఎం.సహోదర్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, గణేష్, శ్యామ్ సుందర్ రావు, శ్రీనివాస్ రావులను ఎన్నుకున్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ది కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ**

పరకాల, మే 2, ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మవుతుందని పరకాల మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని 20వ వార్డు, 42వ బూత్ పెద్దరాజీపేట, 64వ బూత్‌లలో సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలలో ఆలోచించి ఓటెయ్యాలని వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సమన్యాయం చూపుతూ వస్తోందన్నారు. ముఖ్యంగా పేదలకు ఇండ్లు, భూములు ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకుందని గుర్తు చేశారు. పరకాల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతు రుణమాఫీ చేస్తామని, మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. బిజెపికి ఓటేస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, పార్లమెంటులో కూడా కాంగ్రెస్ ఉంటే వేగంగా అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏకు రాజు, బూత్ కమిటీ సభ్యులు వేముల ఆంజనేయులు, బొచ్చు సాల్మన్, బొచ్చు శ్రీను, లక్కం వసంత శంకర్, పబ్బ శ్రీనివాస్, పల్లెబోయిన నరేష్, సత్య కాంత్ కుమార్, చింతల కుమారస్వామి, సవ్వ రాకేష్, బండి రామన్న, చింతల భాస్కర్, చిక్కుల అనిల్ కుమార్, రెండ్ల సంపత్, నగేష్, సోమయ్య, కొండపల్లి చందు, ప్రవళిక, సుచిత తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వినియోగదారులకు నిరంతర విద్యుత్

### భూపాల పల్లి జిల్లా ఎస్.ఈ మల్సుర్ నాయక్





**వెంకటాపూర్, మే 2, ప్రభాతవార్త :** వేసవి కాలంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని భూపాలపల్లి సూపరిండెంట్ ఇంజనీర్ బి. మల్సూరు నాయక్ అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ 33/11 కెవి సబ్ స్టేషన్‌ను ములుగు డివిజనల్ ఇంజనీరు పి. నాగేశ్వర్ రావు తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్‌లలో జరిగే ఎర్తింగ్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ బి. మల్సుర్ నాయక్ మాట్లాడుతూ వెంకటాపూర్, వెల్తుర్లపల్లి సబ్ స్టేషన్‌లో డబుల్ ఎర్తింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వినియోగదారులకు నిరంతర విద్యుత్ కోసం సిస్టం స్ట్రెంతనింగ్ కింద చేసిన పనులపై ఆరా తీశారు. లక్ష్మీదేవిపేట, వెంకటాపూర్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని లక్ష్మీదేవిపేట, బూర్గుపేట, అడవిరంగాపురం, ఆనందాపూర్, పోర్కలపల్లి, తిమ్మాపూర్, మల్లయ్యపల్లె, వెంకటాపూర్, ఎల్లారెడ్డి పల్లె, జవహర్ నగర్, లింగాపూర్ వ్యవసాయ వినియోగదారులకు నిరంతరం సరఫరా కోసం వదులుగా ఉన్న లైన్‌లలో 121 పోల్స్ వేశారు. నిరంతర విద్యుత్ కోసం అధిక లోడ్ ట్రాన్స్‌ఫార్మర్‌ల పై అదనంగా 63 కెవిఏ, 40 కెవిఏ, 25 కెవిఏ, మూడు 25 కెవిఏ లైటింగ్ ట్రాన్స్‌ఫార్మర్ లను అమర్చి వినియోగదారులకు ఓవర్ లోడ్ సమస్యను తీర్చినట్లు తెలుసుకున్నారు. వినియోగదారులకు లో వోల్టేజ్ ప్రాబ్లెం రాకుండా ఉండడం కోసం కొత్తగా 33/11 కెవి లక్ష్మీదేవిపేట సబ్ స్టేషన్‌లో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరియు కొత్తగా 11 కెవి అడవిరంగాపూర్ ఫీడర్, నర్సింగాపూర్ గ్రామానికి 1.2 కి.మీ కొత్త 6.3 కెవి లైన్ మరియు ఇంచెంచెర్వు పల్లె గ్రామానికి చెందిన 0.5 కి.మీ 11 కె.వి లైన్ ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యుత్ లైన్ కంట్రోల్ ఏబి స్విచ్ లు ఏర్పాటు చేయాలని, వాటి వల్ల లైన్‌లో ఏమైనా బ్రేక్ డౌన్ జరిగినప్పుడు త్వరగా గుర్తించడమే కాకుండా వినియోగదారులకు తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరించవచ్చునని వారు తెలియజేశారు. విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి వినియోగదారులకు నిరంతర సేవలు అందించాలని ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని ఎస్.ఈ మల్సూర్ నాయక్ ఆదేశించారు. కాగా ఈ సందర్భంగా విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ఎన్. వేణు గోపాల్, స్వామి రెడ్డి, ఏఈ సురేష్, సబ్ ఇంజనీర్ రాజు, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ జి. ఉదయ భాస్కర్, లైన్ ఇన్స్‌పెక్టర్‌లు వెంకట రెడ్డి, సమ్మి రెడ్డి, లైన్ మెన్ వేణు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

---

## నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న జంపన్న నాయక్

విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించిన వైనం

ఓపెన్ టెన్త్ పరీక్షలకు వచ్చిన నిరుపేద విద్యార్థులు

నిత్యావసర సరుకులు అందించి ఆదుకున్న జంపన్న

జంపన్నకు కృతజ్ఞతలు తెలిపిన నిరుపేద విద్యార్థులు

నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తా

బిఎస్‌పి ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న



**ములుగు, మే 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న అండగా నిలబడుతున్నాడు. తాను చదువుకున్న రోజుల్లో పడ్డ కష్టాలు మరువకుండా పేద విద్యార్థులు అలాంటి కష్టాలు పడవద్దని సంకల్పంతో నిరుపేద విద్యార్థులకు ఆసరగా ఉంటున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లా కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు రాసేందుకు వచ్చిన 10 మంది విద్యార్థులకు తన స్వంత బిల్డింగ్‌లో ఉండి పరీక్షలు రాసేందుకు సౌకర్యం కల్పించారు. అంతటితో ఆగక వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులు కూడా అందజేసి, జంపన్న తల్లిదండ్రులను విద్యార్థులతో ఉంచి వారికి సహాయం చేశారు. వివరాలలో.., ములుగు జిల్లా లోని కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాలకు చెందిన సుమారు పది విద్యార్థులు జిల్లా కేంద్రంలో ఓపెన్ టెన్త్ పరీక్ష రాసేందుకు వచ్చారు. అయితే వారంతా నిరుపేద కుటుంబానికి చెందిన వారని, కనీసం అక్కడి ఉండి పరీక్షలు రాసే స్తోమత లేదని ఆయా ప్రాంతాల ప్రజల ద్వారా తెలుసుకున్న భూక్య జంపన్న నాయక్ వారికి ములుగు లోనే అన్ని వసతులు కల్పించారు. ప్రతి రోజు విద్యార్థులు పరీక్షలు ఎలా రాశారు అని తెలుసుకుంటూ వారికి ఆయా సబ్జెక్టుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ వారికి విద్యాభివృద్ధికి పాటుపడ్డారు. కాగా ఈ సందర్భంగా విద్యార్థులు చరణ్, సంపత్, శ్రీకాంత్, శ్రావణ్, నరేష్ తదితరులు మాట్లాడుతూ మాకు సౌకర్యం కల్పించి ఆదుకున్న భూక్య జంపన్న సహాయం మరువలేమని అన్నారు. కాగా జంపన్న నాయక్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోస్తానని తెలిపారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తాను పాటుపడుతానని, చదువు కోసం విద్యార్థులకు ఎలాంటి సహాయమైన చేస్తానని ఆయన పేర్కొన్నారు.

---

## రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం

తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోని బిజెపి

తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప అభివృద్ధి లేదు

జీఎస్టీ పేరుతో సామాన్యు లను సైతం దోపిడి

మంత్రి సీతక్కతోనే ములుగు ప్రాంతం అభివృద్ధి

ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించుకోవాలి

ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి



**వెంకటాపూర్, మే 2, ప్రభాతవార్త :** భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవడం ఖాయమని ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి అన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఆదేశం మేరకు జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి గాడిద గుడ్డు తప్ప చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే అభివృద్ధికి మోడీ ప్రభుత్వం అడ్డుపడిందని, పదేళ్ళ పాలనలో ఏ ఒక్కరోజు తెలంగాణ ప్రజల గురించి ప్రధాన మంత్రి మోడీ ఆలోచించలేదని ఆయన అన్నారు. జీఎస్టీ పేరుతో సామాన్యులను సైతం కేంద్ర ప్రభుత్వం మోడీ దోచుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశాభివృద్ధిని పట్టించుకోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని మామిశెట్టి కోటి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంత్రి సీతక్క తో ములుగు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మామిడిశెట్టి కోటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, ఎంపీటీసీ జంగిలి రవి శ్రీలత, ఎన్ఎస్‌యుఐ నాయకులు భూస గణేష్, గుర్రపు ప్రవీణ్, అన్నెవేయిన రాజు, గొల్లెన వెంకటేశ్, జంగలి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

---




## ఆర్ఎస్ ప్రవీణ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

బిఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపుకు ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషిచేయాలి

ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, మే 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లా లోని వాజేడు మండలానికి చెందిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ తెల్లంబుల్లేశ్వర రావు సహకారంతో డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో 22 మంది నాగర్ కర్నూల్ జిల్లా మంగలూరు ప్రాంతానికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ ఆపద సమయంలో తాను ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని వారి సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. అదే విధంగా పార్లమెంట్ మహబూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, దీనికి గాను ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలుసుపాటి రాజు, అడ్డూరి సత్యం, బలుసుపాటి ఆనంద్, నాగార్జున, సునీల్, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, మే2 – ప్రభాతవార్త:** ఓటర్లు ప్రశాంత వాతావరణలో వారి ఓటుహక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎన్నికల సీనియర్ డిప్యూటి కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. ఆయన గురువారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజ్, వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ ఐఆర్ఎస్ పాల్గొన్నారు. ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా నిరంతరం తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. డబ్బు, మద్యం, పంపిణికి అవకాశం లేకుండా గట్టి వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం ఎన్నికలఅధికారులతో వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ ఐఆర్ఎస్ మాట్లాడుతు చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని సునిశిత పరిశీలన చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీలు ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలపై నివేదికలను అందజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో డబ్బు, మద్యం, తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. రాజకీయ పార్టీల సమావేశాలు, బ్యానర్లు తదితర సామాగ్రిపై వీడియో సర్వేలైన్స్ టీం రికార్డు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు ప్రతీక్‌జైన్, వేణుగోపాల్, మధు, దామోదర్‌రావు, కాశయ్య, ఎలక్షన్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్ పాల్గొన్నారు.



# మట్టి పనుల్లో మాయగాల్లు ...!?

**ఆ ముగ్గురు ప్రదర్శించే చేతి వాటానికి హద్దు అదుపు లేదని ఆరోపణలు**
**అవినీతి బాగోతాన్ని బయట పెట్టాలని కూలీలు డిమాండ్**
**కూలీల పొట్ట గొడుతున్నారని తెలిపినా అధికారులకు పట్టింపేది ?**
**150 మంది కూలీలకు మట్టి పనుల్లో అన్యాయం జరిగిందని గగ్గోలు**
**ఈజీఎస్ ఈసీ చేతివాటం జరిగిందని, కూలీలు, మేట్లు ధ్వజం**
**పనులు చేసిన తమ పేర్లు లేవు .. జాబ్ కార్డులు తొలగింపు**

మేడారం, ప్రభాతవార్త : పేద ప్రజలకు పనులు కల్పించాలని ప్రభుత్వం ఉపాధి పనులను ప్రవేశపెట్టింది. కానీ ఈజీఎస్ శాఖ ద్వారా ఆఫీసులో పనిచేస్తున్న కొంతమంది మాయగాళ్ళ వలన కూలీలకు డబ్బులు రాకుండా గోల్‌మాల్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కూలీలతో పనులు చేయించడం బాగానే ఉంది. కానీ కూలీల పేర్లు జాబితాలో లేవు. కంప్యూటర్‌లో జాబ్‌కార్డులు లేవు. ఆఫీసుకు వెళ్ళి ఇదేమిటని ప్రశ్నిస్తే ఒకరి మీద ఒకరు చెప్పుకోవడం పరిపాటిగా మారిందని విమర్శలు వస్తున్నాయి. కంప్యూటర్ ఆపరేటర్‌కే తెలుసునని టెక్నికల్ అసిస్టెంట్ చెపుతున్నారు. ఇతనిని అడిగితే ఏపీవో ఇంచార్జ్‌కే తెలుసునని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తాడ్వాయి ఇందిరానగర్‌కు చెందిన 150 మంది కూలీలకు మూడు వారాలుగా పనుల డబ్బులు రాలేదు. ఆఫీసుకు వెళ్ళి అడిగితే ముగ్గురు కూడా ఒకరిపై ఒకరు చెప్పుకోవడం అనుమానాలకు తావిస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సంఘటన నెల రోజులు దాటినప్పటికి ఏం చేయాలో తోచక మేస్త్రీలు, కూలీలు కలిసి ఎంపీడీవోకు వినతిపత్రం రాసుకుని, కార్యాలయాన్ని సందర్శించారు. ఆ సమయంలో ఎంపీడీవో లేకపోవడంతో ఉపాధి పనుల ఏపీవోకు వినతిపత్రాన్ని సమర్పించారు. అయినప్పటికి కూలీలు సంతృప్తి చెందలేదు. ఉపాధి పనుల్లో పనిచేస్తున్న ముగ్గురు అధికారులు అవినీతికి పాల్పడుతూ చేతివాటాలు చూపిస్తున్నారని కూలీలు ఆరోపించారు. అంతేకాకుండా గత నెలలో వారం రోజులు పనిచేశాం. మూడు వారాల పాటు మరికొందరు చేశారు. డబ్బులు రాలేదని ప్రశ్నిస్తే ఆఫీసుకు రమ్మని చెప్పారు. ఆఫీసుకు వెళితే ... ఒకరిపై ఒకరు చెప్పుకోవడం జరిగిందని అన్నారు. ఇదిలా ఉండగా .. ఈ నెలలో రెండు రోజులు గత నెలలో రెండు రోజులు వెళ్ళాం ... పైసలు కోసం వెళితే తమ పేర్లు లేవని జాబ్‌కార్డులను తొలగించబడి ఉంది. ఈ మాయ ఎవరు చేశారని టీఏ అనిల్‌కుమార్‌ను నిలదీశామని, అడిగితే నిలదీశామని, తన పైన గల అధికారి ఏపీవోను సంప్రదించాలని తెలిపారు. అతనిని సంప్రదిస్తే ఈ పని విషయం నాకేమి తెలుసునని బుకాయించాడు. ఇదిలా ఉండగా ఉపాధి పనులు చేసే కూలీల పేర్లను బినామీల పేర్లతో జాబ్‌కార్డులను మారవడం, పేర్లను మారవడం గందరగోళంగా జరుగుతుందని, తాడ్వాయి ఇందిరానగరంకు చెందిన కూలీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎంపీడీవో చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.




## ఓటు హక్కు వినియోగించుకోవడంలో పిఓలు, ఏపిఓలు కీలకం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవడంలో పిఓలు, ఏపిఓలు విధులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయవలసిన పిఓ, ఏపిఓల విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి, అలాగే బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ అనుసంధానంపై చేపట్టాల్సిన చర్యలను పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలు విషయంలో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటరు వివరాలు నమోదు చేసే 17ఏ, టెండర్ ఓటు ఫారం 17సి, పిఓ డైరి, పిఓ డిక్లరేషన్ వంటి ఫార్మాట్లు నింపుటలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న పురుషులు, మహిళల సంఖ్యను రిపోర్టుల్లో నమోదు చేయాలని, అలాగే ప్రతి 2 గంటలకు ఇచ్చే రిపోర్టులో తెలియజేయాలని అన్నారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని అందువల్ల తప్పనిసరిగా సిఆర్‌సి జరిగేలా చూడాలన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అందువల్ల మూడు బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ అనుసంధానంపై మాస్టర్ ట్రైనర్లు సూచించిన విధంగా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పిఓ, ఏపిఓ విధులపై తెలుగు, ఇంగ్లీష్ లో తయారు చేసిన కరదీపికలను పూర్తిగా చదవాలని, అప్పుడు పోలింగ్ ప్రక్రియ, ఫారాలు నింపుటలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 3వ తేదిన ఓపిఓలకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి ఉదయం 10 గంటల వరకు శిక్షణా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్ అవినాష్, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డీఓ మంగిలాల్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయాధికారం మహిళా ఓటర్లదే

కొత్తగూడెం కలెక్టరేట్, మే1 – ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటముల నిర్ణయాధికారం మహిళలది కనిపిస్తుంది. గత ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లా ఓటర్ల గణాంకాలను అధికారికంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల గణాంకాల్లో మహిళల సంఖ్యలో ఒకింత పెరుగుదల కనిపించింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లు సంఖ్యలో పెరుగుదల కనిపించడం విశేషం. ఒక దశలో భ్రూణహత్యల కారణంగా జనాభాల బాలికల సంఖ్యలో తగ్గుదల ఆందోళనను రేకెత్తించింది. ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగాలు తీసుకున్న చర్యలు, సాంకేతిక, సమాచార యుగంలో వచ్చిన మార్పులు కారణంగా సమాజం ఆ రుగ్మతల నుంచి బయటపడినట్లు కనిపిస్తుంది. మహిళా ఓటర్ల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కా రాలు లభించడంతో పాటు అన్నిరంగాల్లో వారికి మరిన్ని అవకాశాలు, ప్రాధాన్యతల పట్ల ఆశాభావం వ్యక్తమవుతుంది. జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 9,88,238 కాగా, వారిలో పురుష ఓటర్ల సంఖ్య 4,79,626, మహిళా ఓటర్ల సంఖ్య 5,08,550, మూడోవర్గం (ట్రాన్స్ జెండర్స్) 62, స్త్రీ, పురుష ఓటర్ల సంఖ్య మధ్య వ్యత్యాసం 28,924గా కనిపించింది.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సునీల్ కుమార్**



ఏటూర్‌నాగారం, మే 2, ప్రభాతవార్త: మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దొడ్ల, కొత్తూరు గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడు పాయం రాకేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చి ప్రజలను మభ్య పెట్టి అధికారం చేపట్టి 120 రోజులు అయినా ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆయన అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, సిద్దబోయిన రాంబాబు, కాళ్ల రాకమృష్ణ, మాదరి రాంబాబు, సురేష్, కమలేష్, సత్యం, రాంబాబు, శ్రీనివాస్, రాజు, రాకేష్, సాయి, అఖిల్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్



ఖమ్మం, మే2, ప్రభాతవార్త: ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్య సాధనకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఎస్ఎస్‌సి 2024 వార్షిక ఫలితాలలో 10కి 10జిపిఏ సాధించిన 16 మంది ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను గురువారం నూతన కలెక్టరేట్‌లో విద్యాశాఖచే నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, విద్యార్థులను అభినందించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు సహకరించాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్య సాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దీనికోసం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ తరఫున తగిన మార్గ దర్శనం చేయాలని ఆయన తెలిపారు.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.

## మూడున్నర లక్షల గంజాయి స్వాధీనం

క్రైం ఖమ్మం, మే 2, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణకు ఖమ్మం రైల్వే పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి సుమారు 3.50లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం జిఆర్‌పి స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో జిఆర్‌పి సిఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి వివరించారు. సికింద్రాబాద్ డివిజన్ క్రైం డిటెక్టివ్ బృందం ఖమ్మం ఆర్‌పిఎఫ్ జిఆర్‌పి అధికారులు సిబ్బంది సంయుక్తంగా మహిళల్లో తనిఖీలు నిర్వహించిన సందర్భంగా కొణార్క్ రైల్లో ఈ గంజాయి పట్టుబడింది. విజయవాడ నుంచి ఖమ్మం వెళ్లే కొణార్క్ రైలు బోగీలో రెండు లగేజి బ్యాగేజిలను గుర్తించి అనుమానంతో తనిఖీ నిర్వహించగా 14కేజీల గంజాయి లభ్యమైంది. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టినట్లు సిఐ తెలిపారు.ఈ బృందంతో రైల్వే పోలీసులు శ్రీనివాసరావు, గురవయ్య, రఘురామరావు, ప్రవీణ్‌కుమార్, మక్బూల్ హుస్సేన్, అబ్దుల్లా, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు మన జన్మ హక్కు

పరకాల, మే 2, ప్రభాతవార్త

ఓటు హక్కు మన జన్మ హక్కు అని,ఓటు హక్కు వినియోగించడం మనందరి బాధ్యత అని జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు.గురువారం పరకాల పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుండి స్థానిక పాత ఏటీఎం మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఓటు వేసి వంద శాతం ఓటింగ్ శాతం జరిగేలా సహకరించాలని ప్రజలను కోరారు.మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని,అంబేద్కర్ రాజ్యాంగం వల్ల దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ అమూల్యమైన ఓటును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని,ఎలాంటి ప్రలోభాలకు లోను అవకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అనంతరం అందరి చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.భారత దేశ పౌరుడైన నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంపై విశ్వాసంతో,మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని,మతం,జాతి,ప్రాంతం,కులం, వర్గం, భాష లేదా ఎలాంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తానని



ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నట్టు ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ డాక్టర్ కె.సత్యనారాయణ, ఏసీపీ కిషోర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, అస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజకుమారి, సీఐ రవిరాజ్, సిడిపిఓ భాగ్యలక్ష్మి, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఏఈ పంచాయతీ రాజ్ శ్రీలత, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ రమణ, ఏపియం క్రాంతి, ఏపిఏ ఇందిర, అంగన్వాడీ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా ఆర్‌పిలు, ఏయన్‌యంలు, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నరోడ్డును తవ్వేశారు, కొత్త రోడ్డుకు కంకర పరిచారు

### -ఏడాదిన్నరగా నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు
### -పట్టించుకోని సంబంధిత అధికారులు

బయ్యారం,మే2,ప్రభాతవార్త

మండలంలోని ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ 2012లో అప్పటి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బీటి రోడ్లు వేయడంతో ఆ రోడ్లు శిథిలావస్థకు చేరి స్థానికులు ఇబ్బందిపడుతున్న విషయాన్ని గమనించిన తెలంగాణ ప్రభుత్వం 2022డిసెంబర్ మాసంలో నాటి గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఐటిడిఏ నిధులతో చోక్లాతండా నుండి బాలాజీపేట, గౌరారం, వినోభానగర్, మొట్లతండాను కలుపుతూ గరిమెళ్ల వరకు బీటి రోడ్డు రెన్యూవల్ రోడ్డు మారామత్తులకు సుమారుగా 6కోట్ల నిధులు వెచ్చించి వెంకట్రాంపురం జిపి పరిధిలోని చోక్లాతండాలో అప్పటి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌ల చేతుల మీదుగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. సంబందిత గుత్తెదారు పనులు దక్కించుకొని ఉన్న బీటి రోడ్డును తొలగించి దానిపై కంకర పోసి వది లేశారు. ఆనాటి నుండి నేటి వరకు ఆయా గ్రామాల ప్రజలు మండ లానికి చేరు కోవాలంటే రాకపోకలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే స్థానికులు నరకయాతన అను భవిస్తూ తమ పనులను వెళ్లదీసుకుంటున్నారు. ఈ కంకరరోడ్డుపై వాహ నాలు జారి కిందపడిన సంఘటనలు అనేకం ఉన్నాయని స్థానికులు చెబు తున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు గాని, పర్యవేక్షకులు గాని కన్నెత్తి చూడకుండా రోడ్డు పనులు చేసే సదరు కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



**శిలాఫలకం నేమ్ బోర్డు లేకుండా దర్శనం:**

వెంకట్రాంపురం జిపి పరిధిలోని చోక్లాతండా నుండి గరిమెళ్ల బీటి రోడ్డు రెన్యూవల్‌లో భాగంగా మరామత్తుల కోసం వేసిన శిలాఫలకం మంత్రులు హడావిడిగా 2022డిసెంబర్ 22న ఆవిష్కరించిన తర్వాత అది కొంతకాలానికే ఐడిపోయి శిలాఫలకంపై నేమ్ బోర్డు లేకుండానే దర్శినమిస్తుంది.

**-మీసాల రాంబాబు(వినోభనగర్)**

వినోభనగర్ నుండి గౌరారం మీదుగా ముత్యాలమ్మగూడెం రోడ్డు నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే టూ వీలర్ వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నామని రాత్రి సమయాల్లో అనేక ప్రమాధాలకు గురికావాల్సి వస్తుందన్నారు. వెంటనే రోడ్డు మరామత్తు పనులు చేపట్టి బీటి రోడ్డు వేయించాలని సంబందిత అధికారులను వేడుకుంటున్నారు. దీనిపై ఐటిడిఏ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోసం ఫోన్ చేయగా వారు స్పందించలేదు.

# ఆరోగ్యంలో మానుకోటను ప్రథమస్థానంలో ఉంచాలి

### -పనిచేసే కార్మికులపట్ల శ్రద్ధ వహించాలి
### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్,మే2,ప్రభాతవార్త

జాతీయ ఆరోగ్యకార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను ప్రథమస్థానం ఉంచాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండ తీవ్రత 44డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రజలకు హీట్‌వేవ్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓఆర్ఎస్, జింక్ కార్నర్లు ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధిహామి పథకం కింద పనిచేసే కార్మికుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా జాతీయ క్షయవ్యాది నివారణ కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో 18సంవత్సరాలలోపు వారికి 18కిలోల బరువు కంటే తక్కువగా ఉంటే బిసిజి వ్యాక్సిన్ వేయాల్సిన అవశ్యకత ఉందని దానికి సంబందించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు న్యూట్రిషనల్ రిహబిటేషన్ సెంటర్‌కు కావాల్సిన ఏర్పాట్లను చేయాలన్నారు. మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి జిల్లా జనరల్ ఆసుపత్రిలోని సైకియాట్రిస్ట్ వైద్యునికి రిఫర్ చేయాల్సి ఉంటుందని పెర్కొన్నారు. జిల్లాలో సిజేరియన్ కాన్పులశాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీపై అవగాహన కల్పించాలని దానికి తగినట్లుగా గర్భిణీగా ఉన్నప్పుడు యెగా నేర్పించాలని ముఖ్యంగా మొదటిసారి గర్భందాల్చిన స్త్రీల ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివరీ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వోలు డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణి, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, డిపిఓ ఎన్‌హెచ్‌ఎం రుక్కుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# భట్టిల్లో ఉడక బెడుతున్నట్లు వేడిమి

### -పిట్టల్లా రాలి పోయే పరిస్థితి
### -బతుకెట్లా?... అలమటిస్తున్న జనం

పరకాల- ప్రభాతవార్త

పరకాల ప్రాంతంలో ఉష్ణోగ్రత తీవ్రత ఉగ్రరూపం దాల్చింది. దాంతో భట్టీల్లో ఉడుక పెడుతున్నట్లుగా వేడిమితో జనం అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో అడుగు బయట పెడితే పిట్టల్లా రాలిపోయే దుర్భ పరిస్థితులను భరించాల్సిన పరిస్థితి వచ్చింది. ఎన్ని సార్లు తగిన ధూప ఆరదు... తిండి తిందామన్న ముద్ద దిగని పరిస్థితులు ఏర్పడ్డాయి. అట్లాంటి విషమ పరిస్థితుల్లో బయటకెట్లా అని మధ్యతరగతి సామాన్య జనులు పరిస్థితులను చవిచూడాల్సి వస్తోంది. పరకాలలో గత వేసవి కాలం లోను కరోనా సమయంలోనూ 30 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రత పెరగలేదు. ఆ సమయంలో బయటికి రాకుండా ఆంక్షలు విధించారు. తదుపరి సడలింపు ఇచ్చి ఉదయం సాయంత్రం కొన్ని గంటల పాటు నిత్యవసర సరుకులు తెచ్చు కోవడానికి వెసులుబాటు కల్పించారు. ప్రస్తుతం ఏ అధికారుల కట్టడి చేయకున్నా. నిషేదాజ్ఞలు జారి చేయకపోయినా సూర్యబానుడి ప్రభావంతో అధికార నిషేదం కొనసాగుతుంది. అనారోగ్య బాధితులు జెండా వేయ డమిని ఇంట్లో ఉండి కూడా తట్టుకోలేని కట్టడి చేయలేక తల్లిదండ్రులు తంటాలు పడుతున్నారు. ఏది ఏమైనప్పటికి ఉష్ణోగ్రతలు గత వేసవిలో 35 డిగ్రీలు ఉండగా ప్రస్తుతం 46 డిగ్రీల దాక తన ఉనికిని ప్రతి ష్టాపించు కుంటోంది. ఇలాంటి తరునంలో జనజీవనం అతలాకుతలం అవు తోందని పలువురు ఆవేదన వ్యక్తం ఏస్తున్నారు. కాగా గ్రామాల్లో సంచార వైద్యశాలలు ఏర్పాటు కొనసాగించాలని పలువురు అబి ప్రాయపడుతున్నారు.

# బిఆర్ఎస్‌తోనే ప్రజలకు న్యాయం

కురవి,మే2,ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచా రంలో భాగంగా గురువారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని అందుకు పార్టీ కార్యకర్తలు యుద్దసైనికుల్లా పనిచేయాలని కోరారు. ఆయన వెంట పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, సైదులు, రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ఆదేశంతో ఎల్లారెడ్డి పల్లెలో
# ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

ములుగు, మే 2, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో ఎట్టకేలకు ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. ఈజీఎస్ పనుల్లో భాగంగా ఎల్లారెడ్డి పల్లె గ్రామస్థులకు గ్రామంలోని వివిధ పరిసరాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు అందుకు విరుద్ధంగా వెంకటాపూర్ గ్రామంలోని ఒక చెరువు వద్ద పని కల్పించారు. ఈ క్రమంలో ఎల్లారెడ్డి పల్లె గ్రామస్థులు ఉపాధి హామీ పథకంలో పనికి వెళ్లేందుకు కొంత మేర ఇబ్బందులు పడ్డారు. దీనితో ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రేస్ నాయకుడు వీరబోయి మధుకర్ యాదవ్ బుధవారం రోజున మంత్రి సీతక్కను ములుగులో కలిసి ఉపాధిహామీ పని విషయాన్ని వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క ఫీల్డ్ అసిస్టెంటుకు ఫోన్ చేసి ఎల్లారెడ్డి పల్లె గ్రామస్థులకు వారి ఊరిలోనే ఉపాధిహామీ పనులు చేపట్టాలని ఆదేశించారు. దీనితో మంత్రి ఆదేశాల మేరకు అధికారులు గురువారం ఎల్లారెడ్డి పల్లెలోనే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

మొదటి పేజి తరువాయి

*వరంగల్ కలెక్టరేట్, మే 2, ప్రభాతవార్త:*

లోక్‌సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, వరంగల్



జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య, సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్, సిపి అంబర్ కిషోర్ ఝా, పోలీస్ పరిశీలకులు నవీన్ సైని, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింఘా, డిఆర్ఓ శ్రీనివాస్ డిసిపి అబ్దుల్ బారీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.సివిజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



మాట్లాడుతూ...జిల్లాలో ఇప్పటి వరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాలతో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీఐ నుండి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్ఎల్‌సి నిర్వహి స్తున్నట్లు, పూర్తి కాగానే రాండమైజేషన్ ద్వారా అసంబ్లీ సెగ్మెంట్లకు కేటాయి స్తామన్నారు. సివిజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వరంగల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చందర్ మాట్లాడుతూ...వరంగల్ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని, అన్ని ఏర్పాట్లు సంతృప్తి కరంగా ఉన్నాయని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎస్ఎస్‌టి బృందాలు నిత్యం చురుకుగా పనిచేస్తూన్నాయని, డబ్బు మద్యం చురుకుగా పనిచేస్తూన్నాయని, డబ్బు, మద్యం రవాణాను అరికట్టే తీరు సంతృప్తిగా ఉందన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ : మాజీ ఎంపి కవిత

### కేసిఆర్ పథాకాలతో రాజ్యమేలుతున్న కాంగ్రెస్ పార్టీ : మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

### కేసిఆర్ తోనే ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారు : నర్సంపేట మాజీ ఎమ్మేల్యే పెద్ది

*కొత్తగూడ మే 02 ప్రభాతవార్త*

ఆరుగ్యారెంటీలతోటి మాయమాటలు చేప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లేకుండా పోయిందని కేసిఆర్ ప్రభుత్వంలో పెట్టిన పథకాలే ప్రజలకు ఇస్తూ పాలన చేస్తున్నారని,కేసిఆర్ తోనే ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందరని నర్సంపేట మాజి ఎమ్మేల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి,పార్ల మెంట్ అభ్యర్థి మాలోత్ కవిత,మాజి మంత్రి సత్యవతిరాథోడ్‌లు అన్నారు.గురువారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు,పార్టీ అధికార ప్రతినిధి నెహ్రూనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి 5 నెలలు అవుతున్నా ఆరు పథకాలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్పా ఆ పథకాలు ప్రజలకు చేరడంలేదని అన్నారు.ప్రతి మహిళాకు రూ.2500 ఇవ్వలే,రైతు ఋణమాఫి చేయలే,ఆసరా పించన్ రూ.4000 ఇవ్వలే,రైతు బంధు 3 ఎకరాలేకే ఎసింద్రు 5 ఎకరాలకు ఇవ్వలేదు, రైతు పండించిన పటకు గిట్టుబాటు ధర తోపాటు 500 ఇస్తానన్నారు ఇవ్వలే,రైతు భీమా ఊసేలేదు.కళ్యాణ లక్ష్మి ఒకలక్ష తోపాటు తులంబంగారు ఒక్క మహిళాకు ఇవ్వలేదు ఇంత మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఎందుకు గెలిపించామని ప్రజలు అంటున్నారు.ఏజెన్సి ప్రాంత గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి రైతు బంధు ఇచ్చిన ఘనత మాజి ముఖ్యమంత్రి కేసిఇర్ అన్నారు.9 సంవత్సరాలు రాష్ట్ర ప్రజలు భాగుండాలని ఎన్నో పథకాలు పెట్టి నిరుపేద ప్రజలను ఆదుకున్న వ్యక్తి ఎవరంటే కేసిఆర్ అని ప్రతి అక్క,ప్రతి



చెల్లి, పండు ముసలోనుండి యువత వరకు తెలుసు దేశంలోని రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసేవిధంగా కేసిఆర్ తీర్చిదిద్దాడని అన్నారు. సీతక్క మాటలు నమ్మిఓటేసింద్రు సీతక్క అడవుల పాలు కొన్నిసంవత్సరాలు ఎలా తీరిగిందో కొత్తగూడ,గంగారం ప్రజలను అడవులకే పరిమితి చేస్తుందని అన్నారు.కేసిఆర్ ఇచ్చిన అటవి హక్కు పట్టాలు చెల్లవని చెప్పుకుంటూ తిరిగి అధికారంలోకి వాచ్చాక చెల్లని పట్టాలు రద్దుచేసి ఎందుకు పట్టాలు ఇవ్వడంలేదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పోడు భూముల పై 1935 నుండి ఉన్నవారికే పట్టాలు ఇవ్వాలని చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.గిరిజన గిరిజనేతర రైతులకు పోడు భూములకు పట్టాలు ఇస్తానాన్న సీతక్క ఇప్పుడు ఎందుకు ఇవ్వట్లేదని అన్నారు.జూరాలనుండి పాఖాల చెరువుకు నీరు తీసుకొచ్చుంది పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు అలాగే ఈ నీరుకు లిఫ్ట్‌ద్వారా రైతులకు సాగు నీరు అందిస్తానని కవిత అన్నారు.అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయుడు సువర్ణపాక జగ్గారావు,పశువుల గట్టయ్య లకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ములుగు మాజి జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి,ఎంపీసీ సంతోషరాణివెంకటేష్,గంగారం మండల అధ్యక్షులు ఈసం సమ్మయ్య,ఇర్ప సూరయ్య,భూపతి తిరుపతి, సూరయ్య,గొగ్గల లక్ష్మయ్య,మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగరి, అజ్మీరా రమేష్,సిరిగిరి సురేష్,కోనాపురం ఎంపీటిసి స్వప్నలింగన్న,పోగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే మురళినాయక్

*ఇనుగుర్తి, మే 2, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మానుకోట ఎంపిగా బలరాం నాయక్‌ను బారీ మెజారితో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు. గురువారం మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షులు కామినేని సురేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే,జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డితోపాటు స్థానిక నాయకులతో కలిసి ఉపాధిహామీ పనుల వద్ద కూలీలతో మమెకమై కూలీలు తీసిన మట్టితట్టాను మోస్తు కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది బలరాంనాయక్‌కు ఓటువేసి గెలిపించాలని అభ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,ఎంపిటీసి కదిరే జగన్,జల్లా నాయకులు బైరు అశోక్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఓ్రె కవిత, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, కాలేరు శివాజీ,ఏర్పుల నరసింహ, సుధాకర్,పిట్టల నరేష్, కాలేరు రవి, దర్శనం నారాయణ, శివ, నారాయణ,ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.






# గిరిజనులలను అన్ని విధాలుగా ఆదుకుంది మోడి ప్రభుత్వమే

### -ఆరూరి రమేష్

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



గ్రేటర్ వరంగల్ పరిధిలో గల హంటర్‌రోడ్డుల గల వేద కన్వేన్షన్ హాల్‌లో హన్మకొండ జిల్లా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ హాజరై మాట్లాడుతూ నా గెలుపుకై గిరిజన మోర్చా గడప గడప ప్రచారం చేస్తుందని, వారి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో గిరిజనతండాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గిరిజన గుడాలను గ్రామ పంచాయతీల ఏర్పాటుకు మోడి కృషి ఎంతో ఉందని, గిరిజన గ్రామపంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు ఇచ్చింది కేంద్ర బిజెపి ప్రభుత్వమే. ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం నుండి అనేక సబ్సిడీ రుణాలు, పరికరాలు, వాహనాలు అందించిన ఘనత కూడా మోడిదే. గిరిజన మోర్చా నాయకులు కలిసి కట్టుగా పనిచేసి మోడి అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పార్లమెంట్ ప్రభారి, మురళీధర్, అమర్‌సింగ్, తిలవాత్, సురేందర్, కృష్ణా, తిరుపతి, వెంకటేష్, శ్రీనివాస్, తేజ్‌నాయక్, రాజేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిగ్గెస్ట్ ఎడ్యుకేషన్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ బిగ్గెస్ట్ ఎడ్యుకేషన్ ఫెయిర్ పోస్టర్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ విద్యసమితి వారి ఆధ్వర్యంలో గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డిని జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఈజీఎస్ డైరెక్టర్ అందెయాకన్న, జనగామ జిల్లా ఎలక్షన్‌సెల్ ఇన్‌చార్జి రావెల రవి, రాష్ట్రనాయకులు కొమునమరాజు, కేవీడీఎస్ఎస్ ప్రెసిడెంట్ జేరిపోతుల పరుశరాములు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఈనెల 25, 26న ఉప్పల్ శిల్పారామంలో నిర్వ హించబడే తెలంగాణ బిగ్గెస్ట్‌ఎడ్యుకేషన్ ఫెయిర్ పోస్టర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెండెం తారక్‌గౌడ్, అధ్యక్షులు అందె రవికుమార్, శ్యామ్‌రెడ్డి, రమేష్, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ భద్రత వారోత్సవాలలో ప్రమాదాలపై అవగాహన



జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త : విద్యుత్ సంస్థ భద్రతవారోత్సవాలలో భాగంగా ఈనెల 1వ తేదీనుంచి 7వ తేదీ వరకు వారోత్సవాలను విద్యుత్ సంస్థ చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం జనగామలో భద్రత వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు, విద్యుత్ వినియోగదారులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సభ అనంతరం వాల్‌పోస్టర్లు, పాంప్లెంట్లు విడుదల చేశారు. అనంతరం విద్యుత్ వినియోగదారులకు, సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీ వేణుగోపాల్, ఏఈలు శంకర్, కనకయ్య మధు, సతీష్, విద్యుత్ సిబ్బంది రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు




జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ దగ్గర లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ప్రారంభించినట్లు కార్యదర్శి కాసాల సంతోష్ తెలిపారు. దాత కృష్ణవేణి ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు మాచర్ల భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జోన్‌చైర్మన్ జైన రమేష్, క్లబ్ గౌరవ సభ్యులు పజ్జూరి గోపయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హరిశ్చంద్రగుప్తా, ఎడమ సంజీవరెడ్డి, గంగిశెట్టి ప్రమోద్, కూతటి ఉప్పలయ్య, తిరుపల్లి కృష్ణారెడ్డి, లగిశెట్టి వీరలింగం పాల్గొన్నారు.

## పాలకుర్తి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవం

పాలకుర్తి, మే 2 ప్రభాతవార్త : పాలకుర్తి మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులు మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షుడిగా మాసంపల్లి నాగయ్య, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గూడూరు లెనిన్, ప్రధాన కార్యదర్శిగా చెరిపల్లి అశోక్, ఉపాధ్యక్షులుగా బండిపెల్లి మధు రావణ్, గాదెపాక కిరణ్, కార్యదర్శిగా గంగారపు విజయ్, ప్రచార కార్యదర్శిగా గజ్జి సంతోష్‌కుమార్, కోశాధికారిగా కొత్తకొండ వాసు, కార్యవర్గ సభ్యులుగా మారోజు భాస్కర్‌చారి, గుమ్మడిరాజుల సాంబయ్య, తూటి పర్వరాములు, రఫీమహ్మద్, కోఠి సుధాకర్, అల్వోజు యాకస్వామి, కమ్మగాని వెంకటేశ్వర్లు, కమ్మగాని నాగన్న, కోలరాము, ఎడవెల్లి రమేష్, వన్నాల ధనుంజయ్, రేపాల అశోక్, ఉపేందర్ ఎన్నిక య్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికోసం తమవంతు కృషిచేస్తామని తెలిపారు.



# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

ఎఫ్ఎల్‌సీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి

ఓటరుకు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి

పోలింగ్ సిబ్బందికి వసతులు కల్పించాలి

సి విజిల్‌యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలి

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను 77శాతం పూర్తిచేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, జనగామ సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

**– నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి..: సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్**

పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరిపట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం ఈనెల 8 నాటికి పూర్తిచేయాలని, హోం ఓటింగ్, పోస్టల్‌బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియచేయాలని ఆయన సూచించారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వందశాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతీ ఒక్క ఓటర్‌కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలకపాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవీఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందచేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లాకేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్‌శాతం పెరిగే విధంగా ఓటరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణపట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్నచిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు.

**ఓటరుకు సమాచార స్లిప్పులు పంపిణీ చేశాము..: జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్‌భాషా**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును వివరిస్తూ ఓటుహక్కు ఉన్న ప్రతీ ఓటర్‌కు ఓటరు సమాచార స్లిప్పు అందేవిధంగా ప్రణాళిక రూపొందించి 77శాతం అందచేయడం జరిగిందన్నారు. అలాగే ఓటరు గుర్తింపు కార్డు లను 4500ముద్రించడం జరిగిందని పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సీ విజిల్ ద్వారా వస్తున్న ప్రతీ ఫిర్యాదును పరిష్కరిస్తున్నామని అదేవిధంగా 1950కాల్ సెంటర్ వస్తున్న కాల్స్‌కు సమాచారం అందిస్తున్నామన్నారు. ఈనెల 3వ తేదీనుంచి జరగనున్న పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ, హోం ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

# దేశ శ్రేయస్సు బీజేపీతోనే సాధ్యం

బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలతో అభివృద్ధి శూన్యం



రఘునాథపల్లి, మే 2 ప్రభాతవార్త : బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలతో అభివృద్ధి జరగదని దేశ శ్రేయస్సు బీజేపీతోనే సాధ్యమని, దళిత దొర కడియంశ్రీహరి బిడ్డను ఖచ్చితంగా ఓడిస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ జడ్పీటీసీ, బీజేపీ రాష్ట్ర నాయకులు గొరింటాల బలరాం అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి, నిడిగొండ గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో మరోసారి అధికారం చేపడితేనే భారతదేశం ఆర్థికంగా మూడో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధించామని అభివృద్ధికి కారణం దేశ ప్రధాని నరేంద్రమోదీ అని ఆయన అన్నారు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీజేపీకి మంచి ఆదరణ ఉందని ఆయన వివరించారు. పల్లెపల్లెలో పార్టీకి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కమలంపువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్రనేత బొజ్జపెల్లి సుభాష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కవటి ముత్యాలు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశ్ యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు, సీనియర్ నాయకులు గాజుల సంపత్, వల్ల ఉపేందర్, రంజిత్, ఆంజనేయులు, అమృతం శ్రీనివాస్, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ రఘునాథపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక



రఘునాథపల్లి, మే 2 ప్రభాతవార్త : లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు పండి శంకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రానున్న జూలై నుంచి ప్రారంభం కానున్న నూతన లయన్ సంవత్సరానికి ఈ కార్యవర్గం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని, 320ఎఫ్ జిల్లా గవర్నర్ కె.వెంకటరెడ్డి సూచనమేరకు ఈ ఎన్నిక జరిగినట్లు శంకర్‌రెడ్డి తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ కందుల అనిల్‌కుమార్, కార్యదర్శిగా కరిమికొండ ప్రదీప్‌కుమార్, కోశాధికారిగా కోళ్లరాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా తాట రవికుమార్, మినుముల శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న సంవత్సరం 320ఎఫ్ జిల్లా పరిధిలో రఘునాథపల్లి క్లబ్‌నుంచి జిల్లాస్థాయిలో రీజియన్ చైర్మన్‌గా మర్కాల యాదిరెడ్డి, జోన్‌చైర్మన్‌గా కూరెళ్ల ఉపేందర్ గుప్త ఏకకాలంలో ప్రాతినిథ్యం లభించడం గర్వకారణం అని క్లబ్ అడ్మిన్ పూర్వ జోన్ చైర్మన్ లయన్ గండ్ర శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు శామిశెట్టి శంకరయ్య, సభ్యులు లక్ష్మణ్, రవికుమార్, రహీం, కదారి శ్రీనివాస్, మునిరాజ్, కరుణాకర్, బైసారెడ్డి పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణం ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎమ్మార్వో ఆర్డీవో స్పందించాలి

## -దళిత సంఘాల జేఏసీ

నర్సంపేట, మే 2, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎమ్మార్వో ఆర్డీవో స్పందించాలని దళిత సంఘాల జేఏసీ,బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు.స్థానిక అంబేద్కర్ సెంటర్లో గురువారం నిరసన ధర్నా చేసి,మహాసభ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కల్లెపెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ అధ్యక్షులు దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ పూలేవారసుల రాజ్యం అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, పంజాల రాజ్ గౌడ్, జన పోరాట సమితి రాష్ట్ర బాధ్యులు గుంటి ప్రకాష్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎమ్మార్వో ఆర్డీవో స్పందించాలి.నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ భూములలో సర్వే చేసి బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్




చేస్తున్నామన్నారు.అదేవిధంగా నర్సంపేట పట్టణంలోని గాంధీ నగర్లో స్వర్ణకారుల వీధి 13వ వార్డులో గత సంవత్సరాల కింద దాదాపుగా 3 సంవత్సరాలుగా పైగానే దాత మోహన్ రావు తన ఇంటిని మరియు కాళీ స్థలాన్ని ప్రభుత్వానికి గతంలోనే అప్పంగిచారన్నారు.ప్రభుత్వానికి అప్పగించిన తర్వాత భవనము నిరుపయోగంగా కొంతమంది కుట్రదారులు దాదాపుగా దాని ఆస్తి రెండున్నర కోట్లు విలువ గల భవనము మరియు కాళీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని దానిని కూల్చి అక్రమ నిర్మాణాలు చేపట్టడం దానిపైన స్థానిక ఆర్డీవో ఎమ్మార్వో స్పందించి దానిపైన న్యాయం విచారణ చేట్టాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తూ,ఈ అక్రమ నిర్మాణం పట్ల స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అక్రమానికి గురైనా భవనాన్ని ప్రభుత్వ కార్యాలయంగా మార్చే విధంగా అధికారులను ఆదేశించాలని పత్రికాముఖంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి దళిత ప్రజా సంఘాల జేఏసీ బీసీ సంఘాల ఐక్యవేదిక విజ్ఞపిత చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు, బీసీ కులాల నర్సంపేట నియోజకవర్గ నాయకులు శ్రీరామోజు మురళీ, బీసీవై పూలే వారసుల రాజ్యం, పట్టణ అధ్యక్షులు గుడికందుల సంతోష్, స్వర్ణకార బీసీ సంఘం నాగరాజు, రవి, రమేష్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూస్తాం

దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త



వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూస్తామని పిఆర్ఎ పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చాపలబండ మందపల్లి, పీజీతండా గ్రామాల్లో గురువారం పరిశీలించారు. పీజీతండాలో బోర్‌వెల్ నుండి గ్రామానికి వచ్చే పైప్‌లైన్ వేయించడం జరిగిందన్నారు. చాపలబండ గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి గేట్‌వాల్ రిపేర్ చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ట్యాంకులు, బోర్‌వెల్, బావులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో నీటి సమస్య ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్, స్రవంతి సిబ్బంది, సుశాంత్, మాజీ సర్పంచ్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వనసేవకులు మొక్కలను బాగా పెంచాలి

దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త



వన సేవకులు మొక్కలను బాగా పెంచాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని బందపల్లి గ్రామంలో గురువారం వన నర్సరీలను పరిశీలించారు. రాభోయే వర్షాకాలంలో రైతులకు అన్ని రకాల మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. మానవ మనుగడ కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అనంతరం ఎన్ని రకాల మొక్కలను పెంచుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇంటి, నల్లపన్నులు వంద శాతం అయ్యేలా చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొంది స్తుందని రెజ్లింగ్ కోచ్ ఇటుకాల దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శవాణి పాఠశాలలో గురువారం రెజ్లింగ్ సమ్మర్ క్యాంపెనింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారి చైల్డ్ చైర్‌పర్సన్ స్పోర్ట్ అధికారి టిఇఎస్ సత్యవాణి అనుమతితో రెజ్లింగ్ సమ్మర్ క్యాంపెనింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల రెండు నుండి 30వ తారీకు వరకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమయం ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు ఉంటుందన్నారు.

# 35 లీటర్ల నాటుసార స్వాధీనం

నెక్కొండ, మే 2, ప్రభాతవార్త



మండలంలోని చెరువుముందరితండలో కొందరు వ్యక్తులు నాటుసార తయారు చేసి వివిధ గ్రామాలకు రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం అందుకున్న నర్సంపేట ఎక్సైజ్ అధికారులు, సీఐ నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సూరిపల్లి గ్రామ శివార్లలో వాహన తనిఖీలు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై నాటుసారా రవాణా చేస్తూ అధికారులను చూపి వాహనాలను పడవేసి పారిపోయారు. అధికారులు ఆ రెండు వాహనాలను, 35 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని పారిపోయినట్లు వారు పేర్కొన్నారు. ఈ కేసులో బానోతు హరి, సరియా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు

కాటారం, మే 2, ప్రభాతవార్త

గురువారం ఉదయం కాటారం మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు శ్రీపద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు నిర్వహించారు. అనంతరం కాటారం లో ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఎన్నికల కోడ్ తరువాత రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ శ్రీనుబాబు అన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగాలు కలిపించడం జరుగుతుందని శ్రీనుబాబు అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కాటారం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన

నర్సంపేట, మే 2, ప్రభాతవార్త



వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదన్నపేట, నాగుర్లపల్లి, చెరువులో పూడికపనులు చేస్తున్న ఆయా గ్రామాల ఉపాధి కూలీలతో కలిసి ఓటు విలువ తెలుపే కరపత్రాల గురించి చెబుతూ ప్రలోభాలకు లొంగకుండా అందరు వంద శాతం ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని మంచి వారిని ఎన్నుకోవాలని రాష్ట్ర వినియోగదారుల సీఏటీసీవో కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయం కృషి సంస్థ కార్యదర్శి బెజ్జజంకి ప్రభాకర్, విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగంలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్, కారోబార్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ గడువు పొడిగించాలి

నర్సంపేట, మే 2, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఎగ్జాబ్ డేట్ పొడిగించాలని వాట్సాప్ ట్విట్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమీషనర్, శ్రీబుర్ర వెంకటేశం అధికారి ఏబీఎస్‌ఎఫ్, బీఆర్‌ఎస్‌వీ, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా జిల్లాలోని ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సప్లమెంటరీ పరీక్ష ద్వారా మరొక అవకాశం కల్పించగా నేటితో సప్లమెంటరీ గడువు ముగిస్తున్న తరుణంలో చాలా మంది విద్యార్థులు ఎండ తీవ్రతతో పాటు డబ్బులు లేకపోవడం వలనల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యశాఖ కమీషనర్ బుర్ర వెంకటేశం, అధికారికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, గార్ల దృష్టికి వాట్సాప్ ట్విట్టర్ ద్వారా తెలియజేవారు. కావున ఉన్నత అధికారులు స్పందించి ఇంటర్మీఇయట్ సప్లమెంటరీ పరీక్ష తారీకు పొడిగించాల్సిందిగా విద్యార్థి సంఘాల తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వి డివిజన్ కన్వీనర్ సదరం వినయ్, ఎంఎస్‌ఎఫన జిల్లా అధ్యక్షులు సిద్దు, ప్రశాంత్, వినయ్, కుమార్‌రాజు, శ్రీనివాస్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఒకరు అరెస్టు

నెక్కొండ, మే 2, ప్రభాతవార్త

అంబేద్కర్ సెంటర్లోని పండ్ల దుకాణంలో దొంగతనం జరిగిందని దరఖాస్తు ఇవ్వగా ఇందులో భాగంగా ఈ రోజు బానోతు దశ్రు, తండ్రి పేరు దశ్యు, అతన్ని ఈ రోజు పట్టుకోడం జరిగిందని అదేవిధంగా నర్సంపేట అంబేద్కర్ సెంటర్ దగ్గర కూడా ఒక దుకాణంలో షెటర్ లిఫ్ట్ చేసి 20వేల డబ్బులను దొంగతనం చేసిన దాంట్లో కూడా ఈ రోజు ఒప్పుకోవడం జరిగింది. అదేవిధంగా గతంలో కూడా ఇతనిపై పలు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కబడ్డాయి. కాబట్టే ఇతనిని ఈ రోజు మహబూబాబాద్ జైలుకి రిమాండ్ తరళించడం జరిగింది.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# చెల్పూర్ భానుడి భగభగ

**-45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**-విలవిలలాడుతున్న గ్రామాల ప్రజలు**

**-సింగరేణి జెన్కో లతో**

**అధిక ఉష్ణోగ్రతలు నమోదు**



*గణపురం, మే 2, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్‌లో భానుడిగ ప్రతాపానికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గురువారం ఉష్ణోగ్రతలు 45డిగ్రీలు పైగా నమోదయింది. గత సంవత్సరం సమయంలో చెల్పూర్ లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా ఈ సంవత్సరం కూడా అదే మాదిరిగా అధిక ఉష్ణోగ్రత నమోదు అవుతున్నాయి. ఇక్కడ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ 500,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్న క్రమంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. కేటీపిపిలో లక్షల టన్నుల బోగ్గు నిల్వలు, ఇనుముతో పాటు ఉత్పత్తి సమయంలో బొగ్గు మండించే ప్రక్రియ జరుగుతుండటంతో ఉష్ణోగ్రతలు సుమారు 10 కిలోమీటర్లు మేరకు వ్యాపించండంతో పరిసర గ్రామాల ప్రజలు నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలకు రోడ్లపైకి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. అదేవిధంగా కేటిపిపి, సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులు ఉండడంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో చెల్పూర్, భూపాలపల్లి, గణపురం పరిసర గ్రామాల ప్రజలు మధ్యాహ్నం సమయంలో నిప్పుల తలపిస్తుండడడంతో ప్రధాన రహదారి నిర్మానుషంగా మారి ప్రజలు బయటికి రావాలంటే ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో సింగరేణి కార్మికులు, చిరు వ్యాపారులు, ఇతర శాఖల ఉద్యోగులు ప్రజలు ఉపాధి కూలీలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

## జర్నలిస్ట్ రామకృష్ణ కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక సహాయం

*గణపురం, మే 2, ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఈనాడు జర్నలిస్ట్ తాళ్లపల్లి రామకృష్ణ అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మరణించగా అతని చిన్ననాటి స్నేహితులు పుప్పాల దీపక్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు తిరుణహరి శశిధర్, ఇమ్మడి సునీల్, లింగంపల్లి చందర్ రావు, అనుముల మల్లయ్య, సంధ్య, లావణ్య, విడిదినేని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వల్లెంకుంట విద్యార్థి ఎంపిక

**-ఉజ్వల భవిష్యత్తుకు అవకాశం**

**-హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు**

*మల్హార్‌రావు, మే 2, ప్రభాతవార్త*





మండలంలోని వల్లెంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తిచేసి ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో 9.2 జిపిఎ సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన కనకం సాగర్ కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మానుకొండూరు కళాశాలలో బైపిసిలో సీటు సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సుదర్శనం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ కు ఎంపిక కావడం వలన ఎంబిబిఎస్ మరియు ఐఐటి లాంటి ఉన్నత విద్యకు సంబంధించిన ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని తెలిపారు. అదేవిధంగా వల్లెంకుంట పాఠశాల పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిందని ఇదే పాఠశాలలో మరో విద్యర్థిని శనిగరం శివాని 8.2 జిపిఎ సాధించడం జరిగిందని ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు జి. రఘువీర్ నాయక్, కె.మహేశ్వర్, ఎల్. రాజునాయక్, ఎ.స్వర్ణకుమారి, పి.అశోక్ కుమార్, షేక్ మెహరాజ్, కె.పుష్పలత మరియు పాఠశాల కమిటి అధ్యక్షులు శ్రీకళ మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

*గణపురం, మే 2, ప్రభాతవార్త*



గణపురం మండలంలో పలు శుభకార్యాలు కార్యక్రమాలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయ ణరావు పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ తల్లి సంవత్సరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. గ్రామంలో కల్లూరి సతీష్ కూతురి పుష్పాలంకరణ, కీర్తిశేషులు ఎండి అఫ్జల్ కూతురు సమ్రీన్ వివాహ వేడుకల్లో, అనంతరం నగరంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో భాషబోయిన రాహుల్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ విదుదినేని అశోక్, కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, బోనాల రాజమౌళి, మామిళ్ల మల్లికార్జున గౌడ్, గోశాల మహేష్ గౌడ్, నేరేళ్ల శంకర్, గొర్రె ఎల్లయ్య, బోయిని సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ మతతత్వ బిజెపిని ఓడించండి

**-ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం**

**వంశీనీ అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

*కాటారం, మే 2, ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గం కాటారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించిగ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజెపి పదేళ్ల పాలనలో ప్రజాధనం కార్పోరేట్లకు కూడా పెట్టింది తప్పితే ప్రజలకు ఏం చేయలేదని కార్పోరేట్లకు రాయితీ లిస్టు ప్రజల్లో శక్తిని తగ్గించిందని అభివృద్ధిలో ఇతర దేశాలు పోటి పడుతుంది. ఆకలి కోసం అలమటిస్తున్న దేశాల్లో మన దేశం అని ప్రపంచ దేశాలు అభివృద్ధిలో పోటిపడతా ఉంటే మన దేశంలో మతతత్వాన్ని పెంపోందించడంతో పేదరికం పెంచే విషయంలో మహిళలపై దాడులు పెంచే విషయంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీసే విషయంలో బిజెపి పాలన పోటీ పడతాఉందని రాజ్యాంగాన్ని నాలుగు మూల స్తంభాలైన రాష్ట్రాల ఆర్థిక స్వావలంబన లో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక సభ సమానత్వాన్ని దెబ్బతీసిందని యువకులకు ఇస్తానన్న డేటా రెండు కోట్ల ఉద్యోగాలని గాలికి వదిలేసి యువకుల్ని ఉన్మాదులుగా మార్చడానికి ప్రయత్నం చేస్తుందని మూడు అగ్రి చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేసిందని ఢిల్లీలో రైతులు చేస్తున్న నిరసనలను ధర్నాలను తూపాకీ గుండ్లతో ఆపేసి కుట్రలు పన్నుతోందని కార్మికులను మహిళలను వ్యవసాయ కూలీలను చివరికి పత్రికా స్వేచ్ఛను కూడా కాలరాస్తుందని బిజెపి మళ్లీ గెలిస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని అందుకే ఈ దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దేశ ఆర్థిక వ్యవస్త బలపడాలన్న సామాజిక లౌకికత్వాన్ని ముందుకు తీసుకుపోవాలని అంటే బిజెపికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇండియా కూటమి అభ్యర్థులను బలపరుస్తూ బిజెపి చేసిన మోసాలను బుక్లెట్ రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిపిఎం పార్టీ భావిస్తుందని అందులో భాగంగానే బిజెపి పదేళ్ల పాలనలో చేసినటువంటి అన్యాయాన్ని కార్పోరేట్ మద్దతు విధానాల్ని చేర్చి బెక్‌లెట్ తయారు చేసిందని ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెల్లి సిపిఎం పార్టీ ముఖ్య నాయకుల నుండి కార్యకర్తల వరకు ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని బిజెపి మతతత్వ పాలన వద్దు ప్రజాస్వామ్యమే ముద్దు అనే విధంగా చరిత్రలో మిగిలిపోయే విధంగా యువకులు మహిళలు కార్మికులు కర్షకులు రైతులు శ్రామికులు వ్యవసాయ కూలీలు ప్రతి ఒక్కరు ఓటు వేసి ఇండియాకూటమి అభ్యర్థులను అత్యధిక గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ సిపిఎం కాటారం మండల కార్యదర్శి ఆత్మకూరు శ్రీకాంత్ నాయకులువ పోలం చిన్న రాజేందర్, జాడి మల్లేశ్వరి, తరుణ్ సాగర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ కేంద్రాలపై సాముహిక దాడులు

**-40 లీటర్ల నాటు సారా, 3,300 లీటర్ల పానకం ధ్వంసం**

*చిట్యాల, మే 2, ప్రభాతవార్త*



నిషేదిత గుడుంబా తయారీ కేంద్రాలపై ఇన్ఫోర్మెంట్, ప్రొహిబిషన్ వరంగల్ భూపాలపల్లి డిటిఎఫ్, ఎక్సైజ్ స్టేషన్ కాటారం, భూపాలపల్లి బృందాలు మండలంలోని పాసి గడ్డ తండా, గిద్దే ముత్తారం, అందుకు తండా గ్రామాలలో సంయుక్తంగా దాడులు జరిపారు. ఎన్నికల నేపథ్యంలో గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసులు సంయుక్తంగా దాడులు జరపడం సంచలనం కలిగించింది. భూపాలపల్లి ఎక్సైజ్ సూపరిండెంట్ వి. శ్రీనివాస్ తెలిపిన ప్రకారం చిట్యాల మండలంలోని పాసిగడ్డ తండా, గిద్దె ముత్తారం, అందుకు తండా గ్రామాలలో నిషేదిత గుండంబా తయారు చేస్తున్నారని సమాచారం మేరకు సంయుక్తంగా దాడులు జరిపినట్లు చెప్పారు. దాడుల సందర్భంగా 40 లీటర్ల గుడుంబా, 3,300 లీటర్ల చక్కర పానకం ధ్వంసం చేసినట్లు చెప్పారు. దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ శ్రీనివాస్ రెడ్డి, సిఐలు రమ్మ, నాగయ్య, రాజ సమ్మయ్య, ఎస్సైలు రబ్బాని, శిరీష, కిష్టయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతక్రియలు జరిపించిన జయశంకర్ ఫౌండేషన్

*భూపాలపల్ల రూరల్, మే 2, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పోదిలి సారక్క అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారి నిరుపేద కుటుంబం అవడంతో అంతక్రియలు కూడా జరిపించలేని పరిస్థితి గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వెంటనే స్పందించి దాన సంస్కారాలు చేయించి అనంతరం ఆ కుటుంబానికి 5000 వేల రూపాలయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంభరాతి పోచన్న, స్వామి, ప్రేమ్, గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పచ్చి అబద్దాల కోరు

**-ఎంపి అభ్యర్థి కవితకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే**

**-రాష్ట్రంలో కారుగుర్తుని ప్రజలు తిరస్కరిస్తున్నారు**

**-తొమ్మిదేండ్ల పాలనలో చేసింది గుండుసున్నా**

**-గత బిఆర్ఎస్‌లో ముగ్గురు గిరిజన నేతలున్నా**

**-అభివృద్ధికి నోచుకొని మానుకోట జిల్లా**

**-పార్లమెంట్ ఎన్నికల్లో కారు.. సారూ.. సున్నా**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,మే2,ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పచ్చి అబద్దాల కోరు అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మండిపడ్డారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి మాట్లాడుతూ మాజీ సిఎం కేసిఆర్ బుధవారం రాత్రి మానుకోట రోడ్‌షోలో మాట్లాడింది మొత్తం అబద్దాలు అని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటిల్లో ఇప్పటికే 5గ్యారెంటీలను అమలు చేస్తే ఒక్కటే గ్యారెంటీ అమలు చేశారనడం హస్యాస్పదంగా ఉందన్నారు. మిగిలిన ఒక గ్యారెంటి ఎన్నికల కోడ్ రావడంతో నిలుపుదల చేశామని వచ్చే ఆగస్టు 15నాటికి రైతులకు రెండులక్షల రుణమాఫి చేస్తామన్నారు. అబద్దాలతోనే గత పదేండ్లు తెలంగాణ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితకు ఓటు వేస్తే మురుగు కాలువలో వేసినట్లే అన్నారు. గత తొమ్మిదేండ్ల పాలనలో చేసింది ఏమి లేదని తద్వారా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తిరస్కరించడానికి ఇదే నిదర్శనం అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో జిల్లా నుండి గిరిజన మంత్రి, గిరిజన ఎంపి, గిరిజన ఎమ్మెల్యేలు ఉండి కూడా అధికంగా గిరిజనులు ఉన్నా జిల్లాను అభివృద్ధిపథంలో తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కారూ.. సారూ.. సున్నా అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాను తీసేస్తామని ఎక్కడా చెప్పలేదని 33జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపంచాలనేది వారి లక్ష్యం అని అన్నాడని కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆధరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై బురదచల్లె ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలే తిప్పికొడుతారన్నారు. రాష్ట్రంలో 12ఎంపిసీట్లు గెలువడం ఖాయమని రోజురోజుకు పెరుగుతున్న ఆధరణ చూసి తట్టుకోలేక బస్సుయాత్ర విజయవంతం కాకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి మాజీ ముఖ్య మంత్రి మాట్లాడుతున్నా డన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టిన రెండు సంవత్స రాలకే కుంగిపోయిందని కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతా ప్రమాణాలు పాటించా లేదని ఆరోపించారు. త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీని అధిక మెజార్టీతో గెలిపిస్తే కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాన కావడం ఖాయమని జిల్లాలో బలరాంనాయక్ కేంద్రమంత్రి అయ్యే అవకాశం ఉందని తద్వారా మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, కౌన్సిలర్ పోతురాజు, పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీల్, సీనియర్ నాయకులు మాధవపెద్ది రమేశ్‌చందర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, చెలమల్ల నారాయణ, సురేష్‌నాయుడు, బెల్లంకొండ శ్రీనివాస్, బి.రాజు, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## కాంగ్రెస్‌లో చేరిన గుగులోతు మమత

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే2,ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి గురువారం లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ కోడలు గుగులోతు మమతసుభాష్‌నాయక్ కాంగ్రెస్‌పార్టీలో చేరగా నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై తనవంతు కృషిచేస్తానన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, గుగులోతు వెంకట్‌నాయక్, 10వ వార్డు కౌన్సిలర్ హరి తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**-ఎన్నికల్లో అవాంతరాలు సృష్టించొద్దు**

**-రూరల్ సిఐ సర్వయ్య**

మహబూబాబాద్,మే2,ప్రభాతవార్త



త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడవద్దన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రూరల్ ఎస్సై దీపిక, సిబ్బంది రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం.ఎల్)అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి

బయ్యారం,మే2,ప్రభాతవార్త

త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికల్లో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ గెలుపుకోసం కార్యకర్తలు కృషిచేయాలని కేంద్రకమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. గురవారం మండలకేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో చింత వెంకన్న అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో హిందుత్వ ఫాసిజం చాయలు అలుముకున్నాయని పాలకవర్గ పార్టీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఫాసిజానికి మద్ధతు ఇస్తున్నాయని ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్టు భావజాలాన్ని ఓడించడానికి విప్లవ పార్టీ కార్యకర్తలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసి, గిరిజన, దళితులకు సిపిఐ(ఎం.ఎల్) పార్టీ ఆధ్వర్యంలో లక్షల ఎకరాల పోడుభూమిని ప్రజలకు పంచిపెట్టామని గుర్తుచేశారు. ఎన్నో త్యాగాలు చేసి ఈ ప్రాంతంలో ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల కోసం పాటుపడిన సిపిఐ(ఎం.ఎల్)పార్టీని ఆధరించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, యాకన్న, నాగేశ్వర్‌రావు, మేకపోతుల నాగేశ్వర్‌రావు, నర్సింహ, హోలీ, సమ్మయ్య, కొమురయ్య, కోటమ్మ, శంకర్, నారాయణ, మురళి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## హజ్ యాత్రికులకు శిక్షణ

మరిపెడ,మే2,ప్రభాతవార్త




హజ్ యాత్రకు వెళ్లేవారికి మరిపెడ మండలకేంద్రంలోని అరేబియా ఇమ్మదులుం మదర్సలో మౌలానా బది ఉజ్జమ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మక్కా మునర్వలో పాటించే నియమాలు తెలిపారు. యాత్రకు వెళ్లే సమయంలో కావాల్సిన సదుపాయాలు, చదవాల్సిన దువాలుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన కోరుట్ల మదర్సా మౌలానా ముఫ్తి మజ్రుద్దిన్ కష్మి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సుమారు 50మంది హాజీలు సదస్సుకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ రజ్జబ్‌అలీ, నయాబ్ సదరన షేక్ జానీమియా, షేక్ జానీమియా, సబ్దర్, సయ్యద్ షాన్‌వాజ్, సయ్యద్ అవెజ్, పాషా, జావేద్‌ఖాన్, ఘని, ఇర్ఫాన్, గౌస్, వాలి, రహిమ్, ఖురేషి, అఫ్రిద్, మౌలానా, కరీం, అఫ్జల్, అఫిజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ చెక్‌పోస్టులను తనిఖీ చేసిన లావణ్య

పరకాల, మే 2, ప్రభాతవార్త

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పరకాల నియోజకవర్గం పరిధిలోని మున్సిపాలిటీ 5వ వార్డు ఉర్దూ మీడియం పాఠశాల, దళిత వాడ, రాజీపేట, నర్సక్కపల్లె, రాయపర్తి పోలింగ్ బూత్‌లు,నడికూడ చెక్‌పోస్టులను మోడల్ కాంటాక్ట్ కోడ్ అధికారి లావణ్య గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని,అక్రమ మద్యం, నగదు వంటి వాటిని గుర్తించి సీజ్ చేస్తారని చెప్పారు.తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు.ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ వీడియో గ్రాఫర్ కోడేపాక భాస్కర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర ఆలయానికి విరాళం

కేసముద్రం రూరల్,మే2,ప్రభాతవార్త

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్వహించే కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం రూ.20,116విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన కులమే మన బలగం అని అందరం కలసికట్టుగా ఉంటే ఏదైనా సాదించవచ్చున్నారు. గౌడకులస్థులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చిన నా దృష్టికి తీసుకోస్తే వారికి అండగా ఉంటానన్నారు. అనంతరం సమ్మయ్యగౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెజికెఎస్ అధ్యక్షుడు పుట్ట ప్రభాకర్, బిక్షపతి, సాయిలు, యాకయ్య, వెంకన్న, రాజేష్, సుధాకర్, శ్రీనివాస్, నాగరాజు, రాజు, సైదులు, వెంకన్న, ప్రశాంత్, కిరణ్, తరుణ్, సతీష్, నరేష్, నర్సయ్య, నరేందర్, రాజా, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు దినసరి వేతనం రూ. 4వందలు



నెల్లికుదురు, మే 2, ప్రభాతవార్త

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని, రాహుల్‌గాంధీ ప్రధాని ఐతే ఉపాధిహామీ కూలీలకు దినసరి వేతనం రూ. 4వందలు చెల్లిస్తుందని, మానుకోట ఎంపిగా బలరాంనాయక్‌ను గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌లతోపాట రాజులకొత్తపల్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు డేగల వెంకన్న, ఎంపిటీసి వెల్ది గోవర్దన్, సీనియర్ నాయకులు తూళ్ళ నరేందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, రామ్మూర్తి, యూత్ నాయకులు గడ్డమీది వేణు, విజేందర్, తూళ్ళ వెంకన్న, యాకయ్య, రవి, శ్రీధర్, మధు, పిట్టల యాకయ్య, పూస అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ అందించాలి



చిన్నగూడూరు, మే2, ప్రభాతవార్త

ఈ నెల 13న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని అందించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో వస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామిలను మొదటి 100రోజుల్లోనే అమలు చేసి చూపించిందన్నారు. కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్ధి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడి కేంద్రమంత్రి అయ్యే అవకాశం ఉందని దాంతో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, వైస్ ఎంపిపి పిల్లి వీరన్న, రఘువీరారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు వెంకటయ్య మృతి

చింతకాని, మే 2, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి వెంకటయ్య (93) బుధవారం రాత్రి కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్ధి తాండ్ర వినోదరావు అంబటి ఇంటి వద్దకు వచ్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుమారులు అంబటి శాంతయ్య కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో చింతకాని మండల బీజేపీ యువమోర్చ అద్యక్షులు కొండా గోపితో పాటు జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథ, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పెంట్ల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు నాగేశ్వరరావు, బల్లి పిచ్చారావు, సుందర్‌రావు, బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ముత్తినేని



తొర్రూరు, మే 02, ప్రభాతవార్త

కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం అధికార ప్రతినిధిగా పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ మీడియా వ్యవహారాల ఇన్చార్జ్ సుజాత పాల్ నియామక పత్రాన్ని అందజేశారు. సోమేశ్వరరావు 1995లో తొర్రూరు ఎంపీటీసీగా, 1998లో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, 2001లో డీసీసీ ఉపాధ్యక్షునిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల చైర్మన్‌గా, 2004లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా, 2005 పీసీసీ సభ్యునిగా పనిచేశారు. ఈ సందర్భంగా ముత్తినేని మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లానని తెలిపారు. నియామకానికి సహకరించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జ కత్తి వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటోలు సీజ్, డ్రైవర్లపై కేసులు నమోదు



తొర్రూరు, మే 02, ప్రభాతవార్త

ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా రోడ్లపైన ఇష్టం వచ్చిన రీతిలో ఆటోలు పార్క్ చేస్తున్న ఆటోలను సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో రోజు రోజుకు ప్రమాణికుల రద్దితో తొర్రూరు మోయిన్ రోడ్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా రోడ్డు మీద పార్క్ చేస్తున్న 20 ఆటోలను సీజ్ చేసి, ఆటో డ్రైవర్లపై 283 ఐపీసీ క్రింద కేసు నమోదు చేసామని అన్నారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినదని తెలిపారు.

## అదనపు ఈవిఎంల తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, మే 2, ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనపు ఈవిఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ విపి గౌతమ్ పరిశీలించారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం వివిప్యాట్ల గోడౌన్‌లో చేపట్టిన అదనపు ఈవిఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో 35మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు, నోటాతో కలిపి 36 అవుతున్నాయని అన్నారు. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉన్నందున, ఎన్నికల నిర్వహణకు 3బ్యాలెట్ యూనిట్‌ల అవసరం ఉందన్నారు. ఇందుకై అదనపు ఈవిఎంలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈవిఎం గోడౌన్‌లో ఉన్న వైరా ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం నుండి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నెల్లికుదురు, మే 2, ప్రభాతవార్త

రాబోవు మహబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి బలరాంనాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుని, భారత ప్రధానిగా రాహుల్‌గాంధీని చూడాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమపథకాలను వివరిస్తూ మండలంలోని రత్తిరాంతండ గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్లను కలుస్తూ, బలరాం నాయక్ గెలుపుకై ప్రతి ఒక్కరు చేతిగుర్తుకు ఓటువేసి గెలిపించాలని, కోరుతూ విసృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ నాయకులు బాస్కర్‌నాయక్, గ్రామపార్టీ ఉపాధ్యక్షులు సురేష్ నాయక్, పార్టీ కార్యకర్తలు రాజు, హత్తిరామ్, హచ్చు, సూర్య, శ్రీరామ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రేపు సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు రాక...

### సీఎం సభను విజయవంతం చేయండి



కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:

ఈ నెల 4వ తేదీన శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు విచ్చేయు చున్నారని, ఆయన సభను జయప్రదం చేయాలని ఐఎన్‌టీ యూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జరిగిన సమావేశంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ త్యాగరాజు, ఏరియా, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పీతాంబరంలు పాల్గొని మాట్లాడారు. శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో సీఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని అన్నారు. అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని జరిగే బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉమ్మడి జిల్లాల శాసనసభ్యులు పాల్గొంటారని అన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్బర్ట్, కాలం నాగభూషణం, బత్తుల సత్యనారాయణ, అభిషేక్, మహేష్ కుమార్, తిరుపతిరావు, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, సాగర్, పోషం శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, విప్లవ్, శెట్టిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి సీపీఐలో చేరిక

చింతకాని, మే 2, ప్రభాతవార్త :

కోదుమూరు రామలింగేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యుడు బీఆర్ఎస్ నాయకులు అనుబోతు భాస్కర్ గురువారం సీపీఐ ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీఐ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, మండల కార్యదర్శి పావులూరు మల్లిఖార్జున్, కొదుమూరు గ్రామ శాఖ నాయకులు నక్కనబోయిన కృష్ణ, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, నీరుడు గోవిందరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ బొర్ర వెంకటేశ్వర్లు, చిట్టిమోదు కొండలు, అనుబోతు వీరబాబు, జనగాం వెంకటేశ్వర్లు, బల్లి హుస్సేన్, శీలం ఉపేందర్, చల్లగుండ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్

**గూడూరు, మే 2, ప్రభాతవార్త**

ఆనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడ సభల సాక్షిగా ప్రకటించిన హామీల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, వాటి అమలు దిశగా ఎప్పటికప్పుడు ముందడుగు వేస్తూనే ఉందని మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ నాయకులు తమ గళాన్ని వినిపిస్తున్నారు. సంబంధిత కరపత్రాలను పంచుతూ హామీల గురించి వివరిస్తున్నారు. మానుకోట పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అభ్యర్థిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిల ఆధ్వర్యంలో వేరువేరుగా పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని ఏపూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి గ్రామస్తులతో సమావేశమై కాంగ్రెస్ గెలుపుకు సహకరించాలని కోరారు. ఎన్నికల తర్వాత స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.2లక్షల పంట రుణాలను మాఫీ చేసేందుకు హామీ కూడా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోతు కొమ్మాలుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఇక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో మండలంలోని తీగలవేణి గ్రామపంచాయతి పరిధిలో గురువారం ప్రచారం నిర్వహించారు. మానుకోట అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించుకోవాలని, రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే వద్ద కాంగ్రెస్‌పార్టీలో చేరిక

**గూడూరు, మే 2, ప్రభాతవార్త**



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి గురువారం ఎమ్మెల్యే మురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈమేరకు పొనుగోడు గ్రామం నుండి తరలివెళ్లి ఎమ్మెల్యేను కలవడం జరిగిందని అక్కడ వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కర్రె వీరయ్య, బెజ్జం రమేష్, నలమాస శ్రీను, దామెర చంద్రశేఖర్, బుర్రసుధీర్‌లతో పాటు పలువురు ఉన్నట్లు తెలిపారు. చేరికల కార్యక్రమంలో రమేష్‌చందర్‌రెడ్డి, బొల్లికొండ మధు, ఎడ్ల నరేష్‌రెడ్డి, వీరస్వామిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### -కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవెందర్

**నడికూడ,ప్రభాతవార్త:**



ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘతన కాంగ్రేస్ పార్టీదేనని నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవెందర్ గౌడ్ అన్నారు.నడికూడ మండలం నర్స క్కపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపిటిసి బుర్ర దీప,కాంగ్రేస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవెందర్ గౌడ్ ఆద్వర్యంలో నాయకులతో కలిసి ఉపాది కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాది హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రేస్ పార్టీదని అన్నారు.ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాసంక్షేమ పథకాలతో పాటు ఆరు గ్యారంటీల హామీలను,ఐదు న్యాయ సూత్రాలను వివరిస్తూ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు.ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందుటకు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

## ఉపాది కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ

**నడికూడ,ప్రభాతవార్త:**



ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాది హామీ కూలీలకు డీహైడ్రేషన్‌కు గురి కాకుండా నాగుర్ల యువసేనా నాయకుడు,స్థానిక ఆర్.ఎమ్.పి లోకటి నగేష్ తన వంతుగా నడికూడ మండల కేంద్రంలో పని చేస్తున్న 350 మంది ఉపాది కూలీలలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.పనులు చేసేటపుడు తలకి రుమాలు,తరుచూ నీళ్ల తీసుకోవాలని తెలిపారు.

## గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూరు,మే2.ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్థులకు గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గౌడ సంఘం జిల్లా నాయకుడు,గుండెబోయిన రాజన్న గౌడ్ అన్నారు.గురువారం మండలంలోని అగ్రంపహాడ్,గ్రామంలో రాజన్న గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గౌడలను పట్టించుకోవడం లేదని తాటి చెట్ల తగ్గిపోయి సరైన అదాయం రావడంలేదని భూములకు ధరలకు పెరగడంతో చెట్లు తోలిగిస్తున్నారాని దింతో తమకు ఉపాధి తగ్గుతుందని ప్రభుత్వం తమ కులస్థులను అదుకోవాలన్నారు.రాష్ట్ర జనభలో సింహభాగంలో ఉన్న తమను కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కల్పించెదుకు గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త**



ఎన్నికల ముందు హమీల వర్షం కురిపించి అములు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టికి గుణపాఠం చెప్పాలి బిజెపి మండలం పార్టి ఉపాధ్యక్షుడు గట్టు వేణు అన్నారు గురువారం పెద్దాపూర్ గ్రామంలో వేణు మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టి ఇచ్చిన హమీలు రుణమాఫీ , మహిళలకు2500,కౌలు రైతులకు రుణాలు,నాలుగు వేల పెన్సన్,ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.కాంగ్రెస్‌కు రైతులపై ప్రేమ లేదని అరోపి ంచారు.రైతుల బాగుపండలంటే కేవలం బిజెపితోనే సాధ్యం మని,కేంద్రంలోని మోది ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులను అదుకోవాలని ఉద్దేశంతో ప్రధాన మంత్రి కిసాన్ పథకం తెచ్చి రైతులకు భరో కల్పించిందన్నారు.

# విజ్ఞతతో ఓటు తో వేద్దాం

**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త**



సమర్ధ నాయకుడి ఎన్నికలతో సుపరిపాలన ఎన్నికల్లో ప్రలోభాలకు గురికావోద్దు,ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని గురువారం ఆత్మకూరు మండలంలో ఓటు హక్కు వినిమోగం పై బూత్ లెవల్ అధికారుల అధ్వర్యంలో అవగాహన ర్యాలి నిర్వహించారు.ఈ సందర్బంగా ఓటు హక్కును నిజాయితిగా ఏటువేయాలని రాజ్యంగం కల్పించిన హక్కు ప్రజల జీవితాలను మారుస్తుతుందని ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి,ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతి సిబ్బంది,కార్యదర్శి యాదగిరి,రాంబాబు,సారంగం,రాజు,రవి స్థానిక యువకులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ప్రచారం

**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త**



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టిని గెలిపించాలని గురువారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంతో కాంగ్రెస్ యువ నాయకులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ కాంగ్రెస్ అభ్యర్ధి కడియం కావ్యను అధిక మెజారితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ యుత్ నాయకుడు ఓరిగంటి మధుకర్‌రెడ్డి,నాగపురి,నాగరాజు,బలబద్ర అకిల్,తదితరులు పాల్గోన్నారు

## విద్యుత్ పొదుపు,భద్రతపై అవగాహన సదస్సు

**నడికూడ,ప్రభాతవార్త:**



తెలంగాణ విద్యుత్ వారోత్స వాల్లో భాగంగా విద్యుత్ పొదుపు,భద్రతపై నడికూడ మండల కేంద్రంలో ఏఈ విశ్వప్రసాద్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని అనుమతి లేని వ్యక్తులు డీటిఆర్ ఫ్యూజులు మార్చే ప్రయత్నం చేయవద్దని అన్నారు.తెగిన విద్యుత్ వైర్లను,వర్షంలో కరెంట్ స్థంబాలను తాకవద్దని తెలిపారు.కరెంట్ లైన్‌ల కింద ఇండ్లు,పందిళ్లు,జెండా గద్దెలు నిర్మించవద్దని తెలిపారు.అలాగే జంతువుల నుండి పంటను రక్షించే క్రమంలో విద్యుత్ కంచే ఏర్పాటు చేయవద్దని అలాంటి వారిపైఊ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జరిగే 5కె రన్‌ను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఓటరు చైతన్యంపై ఈ నెల 5వ తేదీన నిర్వహించే 5కె రన్‌ను విద్యార్థులు, యువత, మహిళలు అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో 5కె రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు కలిగిన ప్రతి ఓటరూ బాధ్యతగా ఓటు వేసేవిధంగా చైతన్యం తీసుకువచ్చేందుకు 5కె రన్‌ను ఈ నెల 5వ తేదీన ఉదయం 6 గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5కె రన్‌ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలతో మళ్లీ మోసపోవద్దు

మొదటి పేజీ తరువాయి



నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీల మీద ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని ఆనాడు అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని చెప్పి వంద రోజులు అని చెప్పి మళ్లీ ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారని పార్లమెంట్ ఎన్నికలు దాటివేయడానికే ఈ దొంగ హామీలు చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ఎవరు లేరని గతంలో జరిగిన పొరపాటును మళ్లీ ఎట్టి పరిస్థితిలో జరుగనివ్వమని ప్రజలు స్వచ్ఛందంగా తెలియ జేస్తున్నా మన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రైతులకు ఈ రోజు ఈ పరిస్థితులు వచ్చేవి కావని అన్నారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు అందివ్వడం లేదని అన్నారు. రైతు బంధు కూడా ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఉపాధిహామీ కూలీలతో కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కవితమ్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, యాకుబ్‌పాషా, మౌలాన, బాలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడంలో పిఓలు, ఏపిఓలు కీలకం

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవడంలో పిఓలు, ఏపిఓలు విధులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయవలసిన పిఓ, ఏపిఓల విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి, అలాగే బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ అనుసంధానంపై చేపట్టాల్సిన చర్యలను పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలు విషయంలో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటరు వివరాలు నమోదు చేసే 17ఏ, టెండర్ ఓటు ఫారం 17సి, పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ వంటి ఫార్మాట్లు నింపుటలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న పురుషులు, మహిళల సంఖ్యను రిపోర్టుల్లో నమోదు చేయాలని, అలాగే ప్రతి 2 గంటలకు ఇచ్చే రిపోర్టులో తెలియజేయాలని అన్నారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని అందువల్ల తప్పనిసరిగా సిఆర్‌సి జరిగేలా చూడాలన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అందువల్ల మూడు బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ అనుసంధానంపై మాస్టర్ ట్రైనర్లు సూచించిన విధంగా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పిఓ, ఓపిఓ విధులపై తెలుగు, ఇంగ్లీష్ లో తయారు చేసిన కరదీపికలను పూర్తిగా చదవాలని, అప్పుడు పోలింగ్ ప్రక్రియ, ఫారాలు నింపుటలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 3వ తేదిన ఓపిఓలకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి ఉదయం 10 గంటల వరకు శిక్షణా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్ అవినాష్, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల ఎఫ్ఎల్‌సీ పరిశీలన

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం) గోడౌన్‌లో ఈసీఐఎల్ నుంచి అదనంగా స్వీకరించిన 2200 బ్యాలెట్ యూనిట్ల మొదటిదశ తనిఖీ (ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పరిశీలించారు. ఈసందర్భంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు ఎఫ్ఎల్‌సికి సంబంధించిన వివరాలను ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులను అడిగి తెలుసుకున్నారు. మొదటి దశ తనిఖీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

మహబూబాబాద్,మే2,ప్రభాతవార్త



రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వ హించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అందరిని సమానంగా చూడాలని ఎవరిపట్ల పక్షపాతంతో వ్యవహరించకూడదన్నారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరుగాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధి కారులను ఆదేశించారు. అదనపు బ్యాలెట్‌ల యూనిట్లు, ఎఫ్ఎల్‌సి, ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, వందశాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమా చార స్లిప్పులు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సీవిజిల్ యాప్ ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్, ప్రధాన పరిశీలకులు రుచిత్‌రాజ్, వ్యయ పరిశీలకులు రమకాంత ధృపాటి, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, అదనపు సహాయ రిటర్నింగ్ అధికారి యం.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ఇంచార్జ్ డిపిఆర్‌వోగా ప్రేమలత

మహబూబాబాద్,మే2,ప్రభాతవార్త



మహబూబాబాద్ ఇంచార్జ్ జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారిగా బి.ప్రేమలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ నుండి ఇంచార్జ్‌గా మహ బూబా బాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అంద జేశారు.

# ఏనుమాముల మార్కెట్‌లో అస్తవ్యస్తం

మొదటి పేజీ తరువాయి

వినవస్తున్నారు. దీంతో ఇక్కడి ఇన్‌చార్జ్‌ల పాలన ఉండడంతో అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహారం నడిపిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**మొక్కుబడిగా తనిఖీలు..**

మార్కెట్‌లో ఇన్‌చార్జ్‌ల పాలన కొనసాగుతోంది. దీంతో మార్కెట్‌లో జీరో వ్యాపారం జోరుగా జరుగుతుందనే ఆరోపణలు వినవస్తున్నారు. అప్పు డప్పుడూ మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తుడడంతో మార్కెట్‌లో కొంత మంది ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అలాగే మార్కెట్ యార్డులో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల అయోమయం..**

ఏనుమాముల మార్కెట్‌లో అధికారులు, వ్యాపారుల తీరుతో రైతులు అయోమయంలో పడుతున్నారు. మార్కెట్ ప్రధానంగా మిర్చి, పత్తి, పల్లికాయ పెద్ద ఎత్తున వస్తుంటాయి. మార్కెట్‌లో జెండా పాటలో కొద్ది మొత్తం సరుకుకు అధిక రేటుకు తీసుకుని మిగతా వాటిని తక్కువ రేటుతో కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కేవలం మార్కెట్ రికార్డుల కోసమే అధికంగా జెండా పాట నిర్వహిస్తున్నారని రైతులు మండి పడుతున్నారు. ఇంత జరుగుతున్న మార్కెట్ వర్గాలు ఏం చేస్తున్నాయి..? అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్తిదారులకు, ట్రేడర్లకు వారధిగా మార్కెట్‌లోని కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన వస్తున్నాయి. అలాగే కొందరు అధికారులు ఒకే యార్డులో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తుడడంతో ఇక్కడ జీరో వ్యాపారం వారి కనుసన్నల్లో జరుగు తుందని తెలుస్తోంది. ఇప్పటికైనా మార్కెట్‌పై కలెక్టర్ దృష్టి సారించి పాలన గాడిన పాడేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

